దేశరాజధాని ఢిల్లీలో ఈరోజు బంగారం ధర
తులం బంగారం (10 గ్రాములు)
1,38,940/- (22 క్యారెట్స్)
1,51,570/- (24 క్యారెట్స్)

ప్రజా వాయిస్

PRAJA VOICE ఇది ప్రజల గొంతుక

/ PRAJA VOICE

WWW.PRAJAVOICE.IN

సంపుటి: 02 | సంచిక:83 | ఎడిటర్:మేనం శ్యామ్ | సోమవారం 12-10-2026 | పేజీలు: 10

సిరా చుక్క

ఓటుకు నోటిచ్చి
గెలిచిన నాయకుడికి,
ప్రజల కష్టాలు కనిపించవు.
గెలిచే ముందు చేతులు జోడించి,
గడపగడపకూ తిరిగే నాయకుడు...
గెలిచిన తర్వాత ముఖం చాటేసి,
ప్రజల ఆశలనే పాతరేస్తూ..
ఓటు కోసం పెట్టిన ఖర్చెంత?
తిరిగి రాబట్టే మార్గమెంత?
అనే లెక్కల్లోనే కాలం గడిపి,
అభివృద్ధిని అటకెక్కిస్తాడు!
ప్రజల ఓటు అతనికి అధికారం...
ఆ అధికారం అతనికి వ్యాపారం!
ప్రజాసేవ మాటల్లోనే మిగిలిపోతే,
ప్రజాధనం దోచుకోవడమే
అసలు వ్యవహారం!

అరుణ్ రెడ్డి పన్నాల.
వికారాబాద్ జిల్లా బ్యూరో

గోవా డ్రగ్స్‌కు అడ్డాగా మారింది

- డ్రగ్ డీలర్లకు గోవా కేంద్రంగా మారిందన్న సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌లో దొరికే మత్తు పదార్థాలు గోవా నుంచే వస్తున్నాయని ఆరోపణ
- తెలంగాణలో ప్రత్యేకంగా ఈగల్ విభాగం ఏర్పాటు చేశామని వెల్లడి
- ప్రధాని మోదీ పిలుపును గోవా సీఎం అమలు చేయరా అంటూ ప్రశ్న
- రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా

తెలంగాణలో ఈగల్ విభాగం ఏర్పాటు

పనాజీ, ప్రజా వాయిస్: గోవా రాష్ట్రం మత్తు పదార్థాల అక్రమ రవాణాకు కేంద్రంగా మారిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లో పట్టుబడుతున్న డ్రగ్స్ గోవా నుంచే వస్తున్నాయని పేర్కొన్నారు. గోవాలో పర్యాటక రంగానికి అంతర్జాతీయ గుర్తింపు ఉన్నప్పటికీ, డ్రగ్స్ కేంద్రంగా పేరుపడటం ఆందోళనకరమని వ్యాఖ్యానించారు. ఆదివారం గోవాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గోయ్ రాబోర్న్' పాదయాత్రలో పాల్గొన్న అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తాను ముఖ్యమంత్రి కాకముందు హైదరాబాద్‌లో మత్తు పదార్థాలు విచ్చలవిడిగా లభించేవని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డ్రగ్స్ కట్టడికి ప్రత్యేకంగా ఈగల్ విభాగాన్ని ఏర్పాటు చేసి చర్యలు చేపట్టామని తెలిపారు. హైదరాబాద్‌లో పట్టుబడుతున్న డ్రగ్స్‌కు గోవాతో సంబంధాలున్నాయన్నది ఆయన చేసిన ఆరోపణ.

మోదీ పిలుపును అమలు చేయరా?

ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన 'నషా ముక్త్ భారత్' పిలుపును గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ అమలు చేయరా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ డ్రగ్స్ అక్రమ రవాణాను

మిగతా 2లో

హోటళ్ల వంటగదుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి

- ఆహార నాణ్యత, పరిశుభ్రతపై తెలంగాణ అధికారుల కీలక సూచనలు
- వంట తయారీ ప్రక్రియపై నిరంతర పర్యవేక్షణకు చర్యలు
- నెల రోజుల్లో కెమెరాలు ఏర్పాటు చేస్తామన్న రెస్టారెంట్ సంఘాలు
- హానికర రంగులు, నిషేధిత పచ్చి గుడ్డు మయోనైజ్ వాడితే చర్యలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



హైదరాబాద్, ప్రజా వాయిస్: తెలంగాణలో హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు అధికారులు కీలక సూచనలు చేసినట్లు సమాచారం. వంటగదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ఆహార తయారీ ప్రక్రియను పర్యవేక్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇటీవల పలు హోటళ్లలో అపరిశుభ్రత, నాణ్యత లేని ముడి పదార్థాల వినియోగం, గడువు ముగిసిన వస్తువులతో వంటకాలు తయారు చేస్తున్నారన్న ఫిర్యాదులు రావడంతో ఈ అంశంపై దృష్టి సారించారు.

నిబంధనల అమలుపై దృష్టి

హైదరాబాద్‌లో రెస్టారెంట్ సంఘాల ప్రతినిధులతో టీజీ సేఫ్ అధికారులు సమావేశమై ఆహార భద్రతకు సంబంధించి పలు సూచనలు చేసినట్లు వెల్లడైంది. ప్రతి రెస్టారెంట్ ఆహార భద్రత, ప్రమాణాల

మిగతా 2లో

ఖమ్మంలో శ్రీవారి ఆలయం.. రూ.89 కోట్లతో నిర్మాణం

- కొత్తగూడెం, అల్లీపురం గ్రామాల మధ్య ఆలయ నిర్మాణం
- ప్రభుత్వం కేటాయించిన 20.04 ఎకరాల భూమి
- నిర్మాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం రూ.89 కోట్లు మంజూరు
- వైఖానస ఆగమ సంప్రదాయంలో శిలాన్యాస పూజలు
- ఖమ్మం, భద్రాద్రి జిల్లాల భక్తులకు స్థానికంగానే శ్రీవారి దర్శనం

2 లో



ఓటు తొలగింపుపై సవాళ్లు

- పొన్నం వర్సెస్ రామచందర్‌రావు
- ఒక్క ఓటరు పేరు తొలగినట్లు చూపాలన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు
- తేదీ, సమయం చెబితే బాధిత ఓటర్లను తీసుకొస్తానన్న పొన్నం
- తెలంగాణలో 70 లక్షల ఓట్లు తొలగించారని మంత్రి ఆరోపణ
- అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదని స్పష్టం
- ఓటరు జాబితా సవరణపై కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం

హైదరాబాద్, ప్రజా వాయిస్: తెలంగాణలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై కాంగ్రెస్, బీజేపీ మధ్య రాజకీయ వాగ్వాదం కొనసాగుతోంది. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అక్రమాలు జరిగాయని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తుండగా, ఆ ఆరోపణలను బీజేపీ ఖండిస్తోంది. ఈ నేపథ్యంలో ఒక్క ఓటరు పేరు తొలగినట్లు నిరూపించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు విసిరిన సవాల్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతి సవాల్ చేశారు.

ఒక్క ఓటరునైనా చూపించగలరా: రామచందర్‌రావు

హైదరాబాద్‌లోని బీజేపీ

మిగతా 2లో

రూ.70 కోట్ల సైబర్ మోసాల గుట్టురట్టు

2 లో

- సైబర్ ముఠాలకు బ్యాంకు ఖాతాలు, సిమ్ కార్డుల సరఫరా
- రామంతాపూర్‌కు చెందిన ఇద్దరు నిందితుల అరెస్ట్
- దేశవ్యాప్తంగా 450 కేసులతో సంబంధం ఉందొచ్చని అనుమానం
- 60 నుంచి 70 ఖాతాల సేకరణ.. హర్యానాకు వివరాల చేరవేత
- పాత రూపాయి నోటుకు రూ.45 లక్షలంటూ బాధితుడికి టోకరా

హైదరాబాద్‌లో భూగర్భజలాల పతనం

- నీటి కష్టాలు షురూ- గతేడాదితో పోలిస్తే 6.85 మీటర్ల లోతుకు పడిపోయిన భూగర్భజలాలు
- ప్రస్తుతం సగటున 11.58 మీటర్ల లోతులో నీటి మట్టం
- సాధారణ వర్షపాతం 619 మి.మీ.లు.. నమోదైంది 457 మి.మీ.లే
- రోజుకు 5,500కు చేరిన నీటి ట్యాంకర్ల బుకింగ్‌లు
- కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి సహా పలు ప్రాంతాల్లో ఆందోళనకర పరిస్థితి

హైదరాబాద్, ప్రజా వాయిస్: హైదరాబాద్ మహానగరంలో భూగర్భజలాల పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. నైరుతి రుతుపవనాల సీజన్ ముగిసినా నీటి మట్టాలు ఆశించిన స్థాయిలో పెరగకపోగా, గతేడాదితో పోలిస్తే మరింత లోతుకు పడిపోయాయి. సెప్టెంబరు చివరి నాటికి గతేడాది ఇదే కాలంతో పోలిస్తే భూగర్భజలాలు 6.85 మీటర్ల మేర దిగువకు చేరినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం సగటు భూగర్భజల మట్టం 11.58 మీటర్ల లోతులో నమోదైంది. నగర పరిధిలో 76 శాతానికిపైగా ప్రాంతాల్లో నీరు 10 మీటర్ల కంటే ఎక్కువ లోతులోనే అందుబాటులో ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

వర్షపాతం లోటుతో పరిస్థితి దిగజారుడు

భూగర్భజలాలు తగ్గడానికి వర్షపాతం లోటు ప్రధాన కారణాల్లో ఒకటిగా కనిపిస్తోంది. హైదరాబాద్ పట్టణ ప్రాంతాల పరిధిలోని 49 మండలాల్లో సెప్టెంబరు చివరి నాటికి సాధారణ వర్షపాతం 619 మిల్లీమీటర్లు నమోదు కావాల్సి ఉండగా, కేవలం 457 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. వర్షాలు తక్కువగా కురవడంతో భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతోంది. దీనికి తోడు పట్టణీకరణ, సహజ నీటి ఇంకుడు ప్రాంతాలు కుంచించుకుపోవడం, వర్షపు నీరు కాలువల ద్వారా వేగంగా బయటకు వెళ్లిపోవడం వంటి అంశాలు భూగర్భజలాల పునరుద్ధరణకు ఆటంకంగా మారుతున్నాయి. ఆగస్టుతో పోలిస్తే సెప్టెంబరు చివరికి నీటి మట్టాలు మరో 0.38 మీటర్ల మేర తగ్గినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి ముప్పు

కూకట్‌పల్లి, అమీర్‌పేట,

మిగతా 2లో

'పుష్ప'ను మించిన స్మగ్లింగ్

- కారులో రహస్య అర
- కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు అక్రమ బంగారం తరలింపు
- విశాఖపట్నంలో డీఆర్ఐ అధికారుల వల
- రూ.8.98 కోట్ల విలువైన 5.83 కిలోల విదేశీ బంగారం స్వాధీనం
- మరోవైపు పొట్టకు గంజాయి కట్టుకుని తరలిస్తూ పట్టుబడిన వ్యక్తి
- రెండు ఘటనల్లోనూ నిందితులపై దర్యాప్తు

ప్రజా వాయిస్
సోమవారం 12-10-2026

గోవా డ్రగ్స్‌కు అడ్డాగా మారింది

మొదటి పేజీ తరువాయి

ఎందుకు అరికట్టలేకపోతున్నారని నిలదీశారు. గోవాలో మత్తు పదార్థాల నియంత్రణకు అక్కడి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గోవాను బీజేపీ నాశనం చేస్తోందని విమర్శలు

ప్రభుత్వ స్థలాలను ఇతరులకు అప్పగించడం, పర్యావరణాన్ని దెబ్బతీయడం ద్వారా బీజేపీ ప్రభుత్వం గోవాకు నష్టం కలిగిస్తోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. గోవా ప్రజల పట్ల వివక్ష చూపుతోందని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

త్వరలో జరగనున్న గోవా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మార్పు రాబోతోందని, గోవా ప్రజలకు మంచి రోజులు వస్తాయని అన్నారు. కాగా, డ్రగ్స్ అక్రమ రవాణాపై రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై గోవా ప్రభుత్వం స్పందన ఈ కథనానికి అందుబాటులో లేదు.

రూ.70 కోట్ల సైబర్ మోసాల గుట్టురట్టు

హైదరాబాద్, ప్రజా వాయిస్: హైదరాబాద్‌లో భారీ సైబర్ మోసాల నెట్‌వర్క్ వెలుగులోకి వచ్చింది. సైబర్ నేరగాళ్లకు కమీషన్ల ఆశ చూపి బ్యాంకు ఖాతాలు, సిమ్ కార్డులు సమకూర్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెట్‌వర్క్‌కు దేశవ్యాప్తంగా సుమారు 450 సైబర్ మోసం కేసులతో సంబంధం ఉండొచ్చని, ఆయా కేసుల్లో జరిగిన లావాదేవీల విలువ రూ.60 కోట్ల నుంచి రూ.70 కోట్ల వరకు ఉండవచ్చని దర్యాప్తు అధికారులు అంచనా వేస్తున్నారు.

A1: Gumma Ramesh A2: Mudale Anil

పాత రూపాయి నోటుతో మోసం వెలుగులోకి

పాత ఒక రూపాయి నోటు ఇస్తే రూ.45 లక్షలు చెల్లిస్తామని నమ్మించి ఓ వ్యక్తిని మోసగించిన ఘటన ఈ వ్యవహారానికి ప్రధాన ఆధారంగా మారింది. సెప్టెంబర్ 25న బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితుల మాటలు నమ్మిన బాధితుడు రూ.7,93,351 కోల్పోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసిన పోలీసులు డబ్బు లావాదేవీలను పరిశీలించగా, సైబర్ ముఠాలకు బ్యాంకు ఖాతాలు, సిమ్ కార్డులు అందిస్తున్న నెట్‌వర్క్ వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు.

కమీషన్ల ఆశతో ఖాతాల సేకరణ

ఈ కేసులో రామంతాపూర్‌కు చెందిన గుమ్మ రమేశ్ (39), ముడాలే అనిల్ (19)ను పోలీసులు ఈ నెల 8న అరెస్టు చేశారు. వారి నుంచి రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటకలోని బీదర్ జిల్లాకు చెందిన రమేశ్ కొంతకాలం హైదరాబాద్‌లో అద్దె కారుతో రవాణా సేవల్లో పనిచేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ క్రమంలో సైబర్ మోసాలకు పాల్పడే వ్యక్తులతో పరిచయాలు ఏర్పడినట్లు పేర్కొన్నారు.ఆ పరిచయాల ద్వారా మరో పరారీలో ఉన్న నిందితుడితో కలిసి రామంతాపూర్ పరిసర ప్రాంతాల్లోని వ్యక్తులను సంప్రదించి, కమీషన్ ఇస్తామని చెప్పి వారి బ్యాంకు ఖాతాలు, సిమ్ కార్డులు సేకరించినట్లు ఆరోపిస్తున్నారు. ఇలా సుమారు 60 నుంచి 70 బ్యాంకు ఖాతాలను సేకరించి, వాటికి సంబంధించిన పాస్‌బుక్కులు, డెబిట్ కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలు, సిమ్ కార్డులను కొరియర్ ద్వారా హర్యానాలోని పరిచయస్తులకు పంపినట్లు దర్యాప్తులో వెల్లడైందని పోలీసులు తెలిపారు.

మోసాల సొమ్ము బదిలీకి ఖాతాలు

ఈ ఖాతాలను సైబర్ మోసాల ద్వారా వచ్చిన సొమ్మును స్వీకరించడానికి, ఇతర ఖాతాలకు బదిలీ చేయడానికి ఉపయోగించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇలాంటి ఖాతాలను 'మ్యూల్ అకౌంట్లు'గా పిలుస్తారు. ఇతరుల పేర్లపై తెరిచిన లేదా వారి నుంచి సేకరించిన ఖాతాల ద్వారా డబ్బును పలు దశల్లో బదిలీ చేయడంతో అసలు నేరగాళ్లను గుర్తించడం కష్టమవుతుంది.అరెస్టయిన అనిల్ మూడు వేర్వేరు బ్యాంకుల్లో పొదుపు ఖాతాలు తెరిచి వాటి వివరాలను రమేశ్‌కు అందించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇందుకు ప్రతిఫలంగా కమీషన్ తీసుకున్నట్లు ఆరోపించారు. ఈ నెట్‌వర్క్‌లో మరికొందరి పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా నమోదైన కేసులు, బాధితుల సంఖ్య, ఖాతాల ద్వారా జరిగిన లావాదేవీల పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

ఐటీ చట్టం కింద కేసులు

ఈ వ్యవహారంలో సమాచార సాంకేతిక చట్టంలోని 66సీ, 66డీ సెక్షన్లతో పాటు భారతీయ న్యాయ సంహితలోని 318(4), 319(2), 336(3), 340(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఏసీపీ ఆర్.జి. శివ మారుతి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ ఎం. సురేందర్, ఆయన బృందం చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

యువతపై దాడులా..

- రేపు సుప్రీంకోర్టుకు రండి
- బీజేపీ గూండాలు, పోలీసులు యువతను అణచివేశారంటూ రాహుల్ గాంధీ ఆరోపణ
- సుప్రీంకోర్టు వైపు మార్చ్ చేపట్టనున్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు
- రాజ్యాంగ పరిరక్షణకు యువత, ప్రజాస్వామ్య వాదులు తరలిరావాలని పిలుపు
- ఓట్ల చోరీ, ఎన్నికల విధానంలో సమస్యలపై వినతిపత్రం సమర్పణ
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తొలగింపునకూ డిమాండ్

న్యూఢిల్లీ, ప్రజా వాయిస్:యువతపై భారతీయ జనతా పార్టీకి చెందిన వారు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. యువత గొంతును అణచివేసేందుకు పోలీసులు కూడా ప్రయత్నించారని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో విడుదల చేస్తూ, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కోసం సోమవారం సుప్రీంకోర్టు వద్దకు తరలిరావాలని యువతకు పిలుపునిచ్చారు.

రాజకీయ, కులమత భేదాలు వద్దు

యువత తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా, ద్వేషానికి తావులేకుండా ప్రేమతో వ్యక్తపరచాలని కోరుకుంటోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అయితే, వారిపై దాడులు చేసి అణచివేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని రక్షించాలనుకునే, ప్రజాస్వామ్యాన్ని సమర్థించే ప్రతి ఒక్కరూ రాజకీయ పార్టీలు, కులమత భేదాలకు అతీతంగా ఉద్యమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు కూడా సుప్రీంకోర్టు

'పుష్ప'ను మించిన స్మగ్లింగ్

విశాఖపట్నం, ప్రజా వాయిస్: టాలీవుడ్ చిత్రం 'పుష్ప'లో స్మగ్లింగ్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. అయితే, వాస్తవ జీవితంలోనూ అక్రమ రవాణాదారులు వినూత్న పద్ధతులను అనుసరిస్తూ పట్టుబడుతున్నారు. కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు కారులో విదేశీ బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్న ముఠాను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు విశాఖపట్నంలో పట్టుకున్నారు. ఈ తనిఖీల్లో రూ.8.98 కోట్ల విలువైన 5,832.90 గ్రాముల స్వచ్ఛమైన విదేశీ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

రహస్యంగా బంగారం తరలింపు

కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా బంగారం తరలిస్తున్నారన్న సమాచారంతో డీఆర్ఐ అధికారులు నిఘా పెట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన ఓ కారును వెంబడించి ఆపి తనిఖీ చేయగా, ముందు సీటు కింద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రహస్య అరలో బంగారం దాచినట్లు గుర్తించారు. బంగారాన్ని కస్టమ్స్ చట్టం కింద స్వాధీనం చేసుకున్న అధికారులు, ఈ వ్యవహారంలో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారిని న్యాయస్థానం ద్వారా న్యాయ విచారణ నిమిత్తం కస్టడీకి తరలించినట్లు సమాచారం. బంగారం ఎక్కడి నుంచి తీసుకొచ్చారు, ఎవరికి అందజేయాలనుకున్నారు అనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

పొట్టకు గంజాయి కట్టుకుని ప్రయాణం

మరో ఘటనలో గంజాయిని అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించిన తమిళనాడుకు చెందిన 43 ఏళ్ల వ్యక్తి పోలీసులకు చిక్కాడు. తేని జిల్లాకు చెందిన అతడు ఒడిశా సరిహద్దు ప్రాంతంలో ఓ వ్యక్తి నుంచి మూడు కిలోల గంజాయిని కొనుగోలు చేసినట్లు సమాచారం. పోలీసులకు అనుమానం రాకుండా ఉండేందుకు గంజాయిని పొట్టకు చుట్టి, దానిపై టేపులు అతికించుకున్నాడు. బయటకు చూస్తే పెద్ద పొట్ట ఉన్న వ్యక్తిలా కనిపించేలా జాగ్రత్తపడ్డాడు.

షర్టు కింద వేలాడిన టేపుతో బయట పడిన బాగోతం

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతపల్లి నుంచి నర్సీపట్నం వైపు ప్రయాణిస్తుండగా అతడి చొక్కా కింద టేపు వేలాడటాన్ని గమనించిన ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా గంజాయి అక్రమ రవాణా విషయం బయటపడింది. నిందితుడిని అరెస్టు చేసి, గంజాయి ఎక్కడి నుంచి తీసుకొచ్చాడు, ఎక్కడికి తరలిస్తున్నాడు అనే అంశాలపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

ఖమ్మంలో శ్రీవారి ఆలయం.. రూ.89 కోట్లతో నిర్మాణం

ఖమ్మం, ప్రజా వాయిస్: ఖమ్మం జిల్లా భక్తులకు శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనాన్ని మరింత చేరువ చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో నూతన ఆలయాన్ని నిర్మించనున్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని ధంసలాపురం రెవెన్యూ పరిధిలో, కొత్తగూడెం–అల్లీపురం గ్రామాల మధ్య ఈ ఆలయాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఖమ్మం–దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారికి సమీపంలో ప్రభుత్వం 20.04 ఎకరాల భూమిని కేటాయించగా, నిర్మాణం కోసం టీటీడీ రూ.89 కోట్లు మంజూరు చేసింది.

వైఖానస ఆగమ సంప్రదాయంలో శిలాన్యాసం

ఈ నెల 12న టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో వైఖానస ఆగమ సంప్రదాయం ప్రకారం శిలాన్యాస పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల చినజీయర్ స్వామిని ఆహ్వానించారు.

భక్తులకు విస్తృత సౌకర్యాలు

ప్రతిపాదిత ఆలయ ప్రాంగణంలో భక్తులకు అవసరమైన సౌకర్యాలతో పాటు విశాలమైన గదులు, ఇతర అనుబంధ భవనాలను నిర్మించనున్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు తిరుమలకు వెళ్లకుండానే స్థానికంగా శ్రీవారిని దర్శించుకునేందుకు ఈ ఆలయం దోహదపడనుంది. ఆలయ నిర్మాణంతో ఆ ప్రాంతంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు పెరగడంతో పాటు భక్తుల రాకపోకల ద్వారా స్థానిక ఆర్థిక కార్యకలాపాలకూ ఊతం లభించే అవకాశం ఉంది.

తెలంగాణలో టీటీడీ ధార్మిక కార్యక్రమాలు

తెలంగాణలో ఇప్పటికే హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయాలు ఉన్నాయి. మరోవైపు శ్రీవాణి ట్రస్టు ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో కొత్త ఆలయాల నిర్మాణం, పురాతన ఆలయాల పునరుద్ధరణ కార్యక్రమాలను టీటీడీ చేపడుతోంది. దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాల నిర్మాణం, ధార్మిక కార్యక్రమాల విస్తరణకు చర్యలు కొనసాగుతున్నాయి.

ఆధ్యాత్మిక కేంద్రంగా ఖమ్మం

రూ.89 కోట్లతో నిర్మించనున్న ఈ ఆలయం పూర్తయితే ఖమ్మం ప్రాంతంలో మరో ముఖ్యమైన ఆధ్యాత్మిక కేంద్రం అందుబాటులోకి రానుంది. అయితే నిర్మాణ పనుల పూర్తి గడువు, ఆలయ ప్రారంభోత్సవ తేదీ, ఇతర సౌకర్యాలకు సంబంధించిన వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

ఓటు తొలగింపుపై సవాళ్లు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం అనంతరం రామచందర్‌రావు మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణపై కాంగ్రెస్ నేతలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటరు జాబితా నుంచి పేరు తొలగిన ఒక్క వ్యక్తినైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల ముందుకు తీసుకురాగలరా అని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా బోగస్, మరణించిన, నకిలీ ఓట్లను తొలగించిందని ఆయన సమర్థించారు. ఈ ప్రక్రియను 'ఓటు చోరీ'గా అభివర్ణించడం సరికాదని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు సమర్పించలేదని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

తేదీ, సమయం చెప్పండి.. తీసుకొస్తా: పొన్నం

రామచందర్‌రావు వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ ప్రతి సవాల్ విసిరారు. ఓటు కోల్పోయిన వ్యక్తిని చూపించాలని అడిగిన రామచందర్‌రావు, తేదీ, సమయం చెబితే బాధిత ఓటర్లను తీసుకొస్తానని అన్నారు. 'ఎస్ఐఆర్' పేరుతో దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లు, తెలంగాణలో 70 లక్షల ఓట్లు, హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు తొలగించారని ఆయన ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన ఓటర్ల పేర్లే అధికంగా తొలగించారని విమర్శించారు.

అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదు

ఓటరు జాబితాను ప్రక్షాళన చేయడం అవసరమేనని, అయితే ఆ ప్రక్రియలో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో పేర్లు తొలగించడంపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను బీజేపీ ఖండిస్తుండగా, ఎన్నికల సంఘం చర్యలను ఆ పార్టీ సమర్థిస్తోంది. మరోవైపు, తొలగింపులపై కాంగ్రెస్ నేతలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో ఇరువురు నేతల సవాళ్లు, ప్రతి సవాళ్లతో ఓటరు జాబితా సవరణ అంశం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

హైదరాబాద్‌లో భూగర్భజలాల పతనం

మొదటి పేజీ తరువాయి

శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, శంకర్‌పల్లి, కేపీహెచ్‌బీ, కుత్బుల్లాపూర్, సరూర్‌నగర్, జీడిమెట్ల, ఎస్సార్‌నగర్, దుండిగల్, చెంగిచెర్ల, ఫతుల్లాగూడ, హఫీజ్‌పేట, రామంతాపూర్ తదితర ప్రాంతాల్లో భూగర్భజలాల పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. బోర్లపై ఆధారపడే కుటుంబాలకు నీటి లభ్యత సమస్యగా మారే ప్రమాదం ఉంది. నీటి మట్టాలు మరింత పడిపోతే గృహావసరాలకు నీటిని సమకూర్చుకోవడం కష్టతరమయ్యే అవకాశం ఉంది.

ట్యాంకర్లకు పెరుగుతున్న డిమాండ్ మరోవైపు హైదరాబాద్ జలమండలి పరిధిలో నీటి ట్యాంకర్లకు

డిమాండ్ పెరుగుతోంది. సాధారణంగా అక్టోబరు మొదటి వారంలో రోజుకు 3,000 నుంచి 3,500 వరకు ట్యాంకర్ బుకింగ్‌లు నమోదవుతుండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 5,500కు చేరినట్లు సమాచారం. కొన్ని రోజుల్లో బుకింగ్‌లు 6,500కు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. బోర్లలో నీరు తగ్గిపోవడంతో పలు ప్రాంతాల ప్రజలు ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

వర్షపు నీటి సంరక్షణే పరిష్కారం

భూగర్భజలాలపై ఒత్తిడిని తగ్గించేందుకు వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇళ్లలో, వాణిజ్య సముదాయాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం, చెరువులు, ఇతర జలవనరులను పరిరక్షించడం, నీటిని పొదుపుగా వినియోగించడం అవసరమని పేర్కొంటున్నారు. వేసవి ప్రారంభానికి ముందే నీటి సరఫరా, ట్యాంకర్ల నిర్వహణ, ప్రత్యామ్నాయ నీటి వనరులపై సమగ్ర ప్రణాళిక రూపొందిస్తే భవిష్యత్తులో తలెత్తే నీటి ఎద్దడిని కొంతమేర నివారించవచ్చు.

పెళ్లి పేరుతో మోసం చేశారంటూ పోలీసు అధికారిపై కేసు

- ఖైరతాబాద్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ బాలస్వామిపై మహిళ ఫిర్యాదు
- 2017 నుంచి వివాహం చేసుకుంటానని నమ్మించి శారీరక సంబంధం కొనసాగించారని ఆరోపణ
- భార్యాపిల్లలు ఉన్న విషయం 2024లో తెలిసిందని ఫిర్యాదులో వెల్లడి
- 2025 జనవరి నుంచి దూరం పెట్టారని మహిళ ఆరోపణ
- సైదాబాద్ పోలీసుల కేసు నమోదు.. కొనసాగుతున్న దర్యాప్తు

హైదరాబాద్, ప్రజా వాయిస్:హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న బాలస్వామిపై ఓ మహిళ చేసిన ఫిర్యాదు పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వివాహం చేసుకుంటానని నమ్మించి పలుమార్లు శారీరక సంబంధం కొనసాగించి, చివరకు పెళ్లికి నిరాకరించారని ఆమె ఆరోపించింది. ఈ ఫిర్యాదు ఆధారంగా సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పరిచయం నుంచి సంబంధం వరకు

బాధితురాలి ఫిర్యాదు ప్రకారం.. 2016లో కోర్టు ఆదేశాల అమలుకు సంబంధించి చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో బాలస్వామితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా పెరిగి, 2017లో వివాహం చేసుకుంటానని హామీ ఇచ్చి తనతో శారీరక సంబంధం కొనసాగించారని మహిళ ఆరోపించింది. అప్పటి నుంచి ఆయన పెళ్లి చేసుకుంటారనే నమ్మకంతో సంబంధాన్ని కొనసాగించినట్లు తెలిపింది.

భార్యాపిల్లలు ఉన్న విషయం తెలిసిందని ఆరోపణ

2021లో తన భర్త మరణించిన తర్వాత కూడా బాలస్వామి వివాహం చేసుకుంటానని నమ్మించి పలుమార్లు శారీరక సంబంధం కొనసాగించారని మహిళ ఫిర్యాదులో పేర్కొంది. అయితే, 2024లో ఆయనకు భార్యాపిల్లలు ఉన్న విషయం తెలిసిందని తెలిపింది. ఈ విషయంపై ప్రశ్నించగా, తనను పెళ్లి చేసుకునే ఉద్దేశం లేదని చెప్పినట్లు ఆరోపించింది.

మానసిక ఒత్తిడికి గురయ్యానని ఫిర్యాదు

2025 జనవరి నుంచి బాలస్వామి తనను దూరంగా పెట్టడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యానని, చికిత్స కూడా తీసుకోవాల్సి వచ్చిందని మహిళ పేర్కొంది. వివాహం చేసుకుంటానని నమ్మించి మోసం చేశారంటూ పోలీసులను ఆశ్రయించింది.

నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు

మహిళ ఫిర్యాదు మేరకు సైదాబాద్ పోలీసులు క్రైమ్ నంబర్ 349/2026 కింద భారతీయ న్యాయ సంహితలోని 69, 81, 351(2), 352 సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతోంది. ఫిర్యాదులో చేసిన ఆరోపణలు ఇంకా విచారణలోనే ఉండగా, దర్యాప్తులో వెలుగు చూసే అంశాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

హోటళ్ల వంటగదుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి

మొదటి పేజీ తరువాయి

సంస్థ ధ్రువపత్రంతో పాటు పరిశుభ్రతకు సంబంధించిన నిబంధనలను పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల్లో హానికరమైన రంగులు వాడకూడదని, నిషేధిత పచ్చి గుడ్డు మయోనైజ్‌ను వినియోగించకూడదని హెచ్చరించారు.

పరిశుభ్రతే ప్రాధాన్యం

వంటగదులను ప్రతిరోజూ శుభ్రం చేయడం, ముడి పదార్థాలను తగిన ఉష్ణోగ్రతల్లో భద్రపరచడం, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం తప్పనిసరని అధికారులు స్పష్టం చేసినట్లు సమాచారం. వంటకు ఉపయోగించే పదార్థాల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిసింది.

నెల రోజుల్లో కెమెరాల ఏర్పాటు

వంటగదుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు విషయంలో రెస్టారెంట్ సంఘాల ప్రతినిధులు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. నెల రోజుల్లోగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ విధానం అమల్లోకి వస్తే ఆహార తయారీ ప్రక్రియలో పారదర్శకత పెరగడంతో పాటు, పరిశుభ్రత ప్రమాణాల అమలును పర్యవేక్షించడం సులభమవుతుందని భావిస్తున్నారు.అయితే, రాష్ట్రవ్యాప్తంగా అన్ని హోటళ్లు, రెస్టారెంట్లకు వంటగదుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయా, లేక ఇవి సమావేశంలో చేసిన సూచనలా అనే అంశంపై స్పష్టత అవసరం. వినియోగదారులు ఆహార నాణ్యతపై ఫిర్యాదులు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచిస్తున్నారు.

నత్తనడకన అమీన్‌పూర్ రోడ్డు పనులు!

- సాయంత్రం వేళ ఫుల్ ట్రాఫిక్ జామ్
- వాహనదారుల అవస్థలు

పటాన్ చెరువు ప్రజావాయిస్ అమీన్‌పూర్–శ్రీదేవి థియేటర్ రోడ్డుపై జరుగుతున్న రోడ్డు పనులు నత్తనడకన సాగుతుండటంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా సాయంత్రం వేళ వాహనాల రద్దీ పెరగడంతో ఆ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. రోడ్డు పనుల కారణంగా వాహనాలు నెమ్మదిగా కదులుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోజూ ఈ మార్గంలో ప్రయాణించే ఉద్యోగులు, స్థానికులు ట్రాఫిక్ సమస్యతో అవస్థలు పడుతున్నారు. రోడ్డు పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయడంతోపాటు ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ట్రాఫిక్ జామ్ తో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తన చిన్న ప్రమాదాలకు గురవుతున్నామని ఈ రోడ్డుపై ప్రయాణించాలంటనే ప్రయాణం నరకప్రాయంగా మారినట్టు పలువురు వాహనదారులు వాపోయారు అధికారులు తక్షణమే స్పందించి రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేసి వాహనదారులకు రహదారిని వెంటనే అందుబాటులోకి తేవాలని ప్రయాణికులు కోరుతున్నారు

వికారాబాద్ జిల్లాకు పదేళ్లు... అభివృద్ధి ఎక్కడ?

- సంబరాలే కాదు.. పదేళ్ల ప్రగతిపై లెక్కలేవి?
- ప్రజల సమస్యలకు పరిష్కారాలేవి?
- పూర్తయిన పనులెన్ని? ఇంకా పెండింగ్ లో ఉన్నవెన్ని?
- పదేళ్ల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేస్తారా?

ప్రజావాయిస్/వికారాబాద్ జిల్లా బ్యూరో:2016 అక్టోబర్ 11న ఏర్పడిన వికారాబాద్ జిల్లా పదేళ్ల ప్రస్థానంలోకి అడుగుపెడుతోంది. ఈ సందర్భంగా సంబరాలతోపాటు అభివృద్ధిపై సమీక్ష జరగాలి. జిల్లా ఏర్పాటుతో ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు వచ్చింది? గ్రామీణ సమస్యలు ఎంతవరకు పరిష్కారమయ్యాయి? అన్నది పరిశీలించాల్సిన అవసరం ఉంది.ప్రకృతి సంపద, వ్యవసాయ భూములు, అనంతగిరి కొండలు, పారిశ్రామిక అవకాశాలు ఉన్నప్పటికీ జిల్లాలో ఇంకా అనేక సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయి.

విద్య,వైద్యం:

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, నాణ్యమైన విద్య, ఆసుపత్రుల్లో వైద్యులు, అత్యవసర వైద్య సేవలను బలోపేతం చేయాలి. గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్య, నైపుణ్య శిక్షణ అవకాశాలు పెంచాలి.

రైతుల సమస్యలు:

పొలాల నుంచి ప్రధాన రహదారులకు వెళ్లే బాటలు, కల్వర్టులు, సాగునీరు, పంట నిల్వ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నక్షా బాటలు, భూ సరిహద్దులు, రెవెన్యూ రికార్డుల సమస్యలను సకాలంలో పరిష్కరించాలి.

రోడ్లు, తాగునీరు:

గ్రామీణ రహదారులు, బస్సు సౌకర్యాలు, తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపాలి.

యువతకు ఉపాధి:

కొత్త పరిశ్రమలు, ఐటీ సేవా కేంద్రాలు, నైపుణ్య శిక్షణ సంస్థలను ప్రోత్సహించి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. తాండూరు పారిశ్రామిక సామర్థ్యాన్ని, అనంతగిరి పర్యాటక అవకాశాలను పర్యావరణ పరిరక్షణతో అభివృద్ధి చేయాలి.పట్టణ, పర్యావరణ అభివృద్ధి: వికారాబాద్, తాండూరు పట్టణాల్లో ట్రాఫిక్, పార్కింగ్, రహదారులు, వర్షపు నీటి పారుదలపై దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలి. అడవులు, చెరువులు, కొండలను కాపాడుతూ అభివృద్ధి చేపట్టాలి.

ప్రజలకు అభివృద్ధి లెక్కలు చెప్పాలి!

పదేళ్లలో ఎన్ని రహదారులు నిర్మించారు? విద్య, వైద్యం, సాగునీరు, ఉపాధి రంగాల్లో ఎంత పురోగతి సాధించారు? ఎన్ని పరిశ్రమలు వచ్చాయి? ఇంకా ఎన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయి? వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?ఈ ప్రశ్నలకు సమాధానంగా అధికారిక గణాంకాలు, నిధుల వివరాలు, పూర్తయిన పనులు, పెండింగ్ ప్రాజెక్టుల జాబితాను ప్రజల ముందుంచాలి.వికారాబాద్ జిల్లా అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి. ప్రతి మండలానికి అభివృద్ధి ప్రణాళిక, ప్రతి గ్రామానికి అవసరాల జాబితా, ప్రతి పనికి గడువు ఉండాలి. ఏటా ప్రజలకు అభివృద్ధి నివేదిక అందించాలి.పదేళ్ల సంబరాల కంటే ప్రజల జీవితాల్లో మార్పు ముఖ్యం. హామీల కంటే ఫలితాలు ముఖ్యం. ప్రచారం కంటే సమస్యల పరిష్కారం ముఖ్యం.

ప్రతి ఏటా చెరువుకు గండం తప్పదా?

- పెద్దపల్లి జిల్లాలో చెరువుల మట్టిపై ఇటుక బట్టీల కన్ను?
- ప్రతి ఏటా తవ్వకాలు జరుగుతున్నాయి
- అధికారుల పర్యవేక్షణ ఏదీ?
- మట్టి ఎక్కడి నుంచి వస్తోంది.. అనుమతులు ఎన్ని?
- చెరువులను కాపాడాల్సిన బాధ్యత జిల్లా అధికారులకు లేదా?



ప్రజా వాయిస్ పెద్దపల్లి జిల్లా ప్రత్యేక కథనంపెద్దపల్లి జిల్లాలో ఇటుక బట్టీల నిర్వహణకు అవసరమైన మట్టి సరఫరాపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇటుకల తయారీ కోసం ప్రతి సంవత్సరం జిల్లాలో ఏదో ఒక చెరువులో మట్టిని తవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా? అనుమతించిన పరిమితుల్లోనే మట్టి తరలిస్తున్నారా? చెరువుల పరిరక్షణపై సంబంధిత శాఖలు దృష్టి సారిస్తున్నాయా? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. ఇటుక బట్టీలకు అవసరమైన మట్టిని ఎక్కడి నుంచి సేకరిస్తున్నారు? చెరువుల నుంచి మట్టి తరలిస్తుంటే సంబంధిత శాఖల అనుమతులు తీసుకుంటున్నారా? ప్రతి సంవత్సరం తవ్వకాల వల్ల చెరువుల స్వరూపం, నీటి నిల్వ సామర్థ్యంపై ఎలాంటి ప్రభావం పడుతోంది? అనే అంశాలను అధికారులు పరిశీలించాలి. అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

బట్టీలు ఎన్ని.. అనుమతులు ఎన్ని?

పెద్దపల్లి, మంథని, రామగిరి, సుల్తానాబాద్, ధర్మారం తదితర ప్రాంతాల్లో ప్రస్తుతం ఎన్ని ఇటుక బట్టీలు పనిచేస్తున్నాయి? వాటికి అవసరమైన మట్టి ఎక్కడి నుంచి వస్తోంది? చెరువుల నుంచి మట్టి తవ్వేందుకు ఎన్ని అనుమతులు ఇచ్చారు? అనుమతించిన పరిమాణానికి మించి తవ్వకాలు జరుగుతున్నాయా? అనే వివరాలను అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

బొగ్గు సరఫరాపైనా పరిశీలన అవసరం!

ఇటుక బట్టీల్లో వినియోగిస్తున్న బొగ్గు ఎక్కడి నుంచి సరఫరా అవుతోంది? కొనుగోళ్లకు సంబంధించిన బిల్లులు, రవాణా పత్రాలు సక్రమంగా ఉన్నాయా? అనే అంశాలపైనా సంబంధిత శాఖలు తనిఖీలు చేపట్టాలి. ఆధారాలతో కూడిన పరిశీలన ద్వారానే సరఫరా వ్యవస్థలో అక్రమాలు ఉన్నాయా లేదా అన్నది తేలుతుంది. చెరువుల నుంచి మట్టి తరలింపుపై రెవెన్యూ, గనులు–భూగర్భ వనరులు, నీటి పారుదల శాఖల అధికారులు తమ పరిధిలో పర్యవేక్షణ చేపట్టాలి. జిల్లాలోని ఇటుక బట్టీలపై సంయుక్త తనిఖీలు నిర్వహించి, మట్టి తవ్వకాలకు సంబంధించిన అనుమతులు, రవాణా వివరాలను పరిశీలించాలి. ఉల్లంఘనలు గుర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఇటుక బట్టీల నిర్వహణ ద్వారా ఉపాధి లభించడం ఎంత ముఖ్యమో, చెరువులను పరిరక్షించడం కూడా అంతే ముఖ్యం. ఇటుకల తయారీ కోసం ప్రతి సంవత్సరం చెరువుల మట్టిని తవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోందనే ఆరోపణలపై అధికారులు దృష్టి సారించాలి. జిల్లావ్యాప్తంగా ఎన్ని చెరువుల నుంచి మట్టి తరలింపునకు అనుమతులు ఇచ్చారు? ఎక్కడెక్కడ తవ్వకాలు జరిగాయి? వాటి వల్ల చెరువులపై ఎలాంటి ప్రభావం పడింది? అనే వివరాలను ప్రజలకు తెలియజేయాలి. మట్టి తవ్వకాలపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి. చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటూనే, నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిగితే బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దక్షిణాఫ్రికా టూర్ ముగిసింది

- సీతక్కకు కాంగ్రెస్ శ్రేణుల స్వాగతం
- శంషాబాద్ విమానాశ్రయంలో మంత్రి సీతక్కకు ఘన సత్కారం
- కొత్తగూడ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు

ప్రజా వాయిస్ | కొత్తగూడ దక్షిణాఫ్రికా పర్యటనను ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్కకు కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ రూప్ సింగ్, తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ చల్లా నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, మాజీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరనేని వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి జిల్లా సభ్యురాలు పులుసం పుష్పలత శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చొప్పరి కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, సర్పంచ్ ఈసం పుష్ప, నోముల ప్రశాంత్ యాదవ్, బోయినేని ప్రశాంత్ రెడ్డి, గొంది సోనీ రాజు, కాయితోజు ఉపేంద్ర చారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పాఠశాల భవనం

- క్షణం క్షణం భయం భయం
- భయం గుప్పిట్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు
- ఎప్పుడు కూలిపోతుందో తెలియని దుస్థితి.
- కలెక్టర్ గారు మా స్కూల్ వైపు చూడండి.
- పాత భవనాన్ని కూల్చివేయాలని స్థానికుల ఆవేదన..

ప్రజా వాయిస్, చెన్నారావుపేట: చెన్నారావుపేట మండల పరిధిలోని శిథిలావస్తుకు చేరిన బోజేర్వు ఎంపీ యుపిఎస్ పాఠశాల అద్వాన స్థితిలో శిథిలాకు చేరింది. పురాతన కాలం నాటి భవనాన్ని వెంటనే కూల్చివేయాలని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పిల్లలకు ఎలాంటి హానీ జరగక ముందే కూల్చివేయాలని గ్రామస్తులు కోరు తున్నారు.ఎప్పుడో కట్టిన భవనం అందులో బోధనలు జరగకపోగా పిల్లలు అందులో ఆడుకునే పరిస్థితి నెలకొంది.ఆ భవనం ఎప్పుడు కూలి పడుతుందో అని క్షణ క్షణం భయం భయం..భయ పడుతున్న పిల్లల తల్లి దండ్రులు.వెంటనే ఆ పాత భవనం దగ్గరికి అధికారులు స్పందించి ఆ భవనాన్ని కూల్చివేయా లని గ్రామస్తులు కోరుతున్నారు...

నాటి ఉద్యమ స్ఫూర్తికి దశాబ్ది వేళ అరుదైన సత్కారం

- మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్వీ అధ్యక్షులు నలపరాజు రమేష్ కు ఘన సన్మానం

ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థి దశ నుంచే అంకితభావంతో పనిచేసిన బీఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ ను యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఘనంగా సన్మానించారు. నాడు తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న కాలంలో నిజాం కళాశాలలో విద్యనభ్యసిస్తూ ఉద్యమం పట్ల ఆకర్షితులైన రమేష్.. అటు నిజాం కాలేజ్, ఉస్మానియా యూనివర్సిటీల్లోనే కాకుండా ఇటు మునుగోడు నియోజకవర్గంలోనూ విద్యార్థులను ఏకం చేస్తూ చైతన్యవంతం చేశారు.ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా సాగిన ఆ పోరాటంలో ఎన్నో లాఠీ దెబ్బలను, నిర్బంధాలను, పోలీసు కేసులను లెక్కచేయకుండా ముందుండి నడిచారు. ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని రాష్ట్ర ఏర్పాటులో కీలక భాగస్వామ్యమైన ఆయన సేవలను ఈ వేదికపై పార్టీ శ్రేణులు ప్రత్యేకంగా అభినందించాయి.ఉద్యమ కష్టాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ కోసం పరితపించిన అసలు సిసలైన యోధులను ఈ విధంగా గౌరవించడం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ ప్రముఖులు, ఉద్యమకారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అమ్మకు అగౌరవం.. పశుగ్రాసాల సంపులో నిమజ్జనం!

- గంగమ్మ వడికి చేరని బతుకమ్మ
- నీటి జాడ లేక భక్తుల నిరాశ
- గుడిపై వర్షాలు లేక కంటతడితోనే బతుకమ్మ నిమజ్జనాలు
- అడుగంటిన జలాశయాలు
- గౌరమ్మ గంగమ్మను విడువమ్మా.. అంటూ ఆడపడుచుల వేడుకోలు
- ప్రతియేటా సాంప్రదాయానికి ఎదురవుతున్న ఇబ్బందులు.

.**ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం** తెలంగాణ సాంస్కృతిక వైభవానికి, ఆడపడుచుల ఆత్మబంధువుకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేళ యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అత్యంతవైభవంగా దృశ్యాలు కనిపించడంతో వర్షాభావం కారణంగా మండలంలోని చెరువులన్నీ పూర్తిగా ఎండిపోయి నెర్రెలుబారడంతో.. తొలి బతుకమ్మను సాగనంపే వేళ మహిళలు కంటతడి పెట్టారు.సంప్రదాయబద్ధంగా చెరువు గంగమ్మ ఒడిలో జరగాల్సిన నిమజ్జనం.. నీరు లేక మండల కేంద్రంలో ఒకప్పుడు జలకళతో కళకళలాడిన వనరులు నేడు చుక్క నీరు కూడా లేకుండా బోసిపోయాయి. తొలి బతుకమ్మను ఎంతో భక్తిశ్రద్ధలతో ఆడిన అనంతరం.. నిమజ్జనం కోసం చెరువుల వద్దకు వెళ్లిన మహిళలకు నిరాశే ఎదురైంది. చెరువుల్లో కనీసం మడుగు నీరు కూడా లేకపోవడంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.చేసేది లేక ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కున్న మహిళలు.. తమ స్థలాలలో ఉన్న గుళ్ల మీదనే బతుకమ్మలను ఉంచి నిమజ్జనాలు జరిపించారు. మరికొందరు చెరువుల పక్కన ఏకంగా పశువుల గ్రాసాల నీటి సంపుల్లో బతుకమ్మలను వేసి కన్నీటి పర్యంతమయ్యారు. అమ్మకు ఇంతటి అగౌరవం జరిగే దుస్థితి వస్తుందని కలలో కూడా అనుకోలేదు అంటూ ఆడపడుచులు ఆవేదన వ్యక్తం చేశారు.గౌరమ్మ గంగమ్మను విడువమ్మా అంటూ పండుగ పూట కళ్లముందు కదలాడిన వర్షాభావ పరిస్థితులను తలచుకుని వారు భావోద్వేగానికి లోనయ్యారు. వర్షాలు పడక కేవలం బతుకమ్మ వేడుకలకే కాకుండా, రాబోయే రోజుల్లో తాగు, సాగు నీటికీ తీవ్ర ముప్పు వాటిల్లుతుందని.. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలా బతుకమ్మ గౌరవాన్ని అగౌరవపరచకూడదు అని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

యండి ఆర్ .చార్జీల పేరుతో ప్రజలపై మరో భారం

- బీజేపీది డిజిటల్ ఇండియా కాదు
- ప్రజలపై డిజిటల్ భారం
- మిరుదొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్ర రాజిరెడ్డి .

ప్రజా వాయిస్ మిరుదొడ్డి.యూపీఐ లావాదేవీలపై ఎం డి ఆర్.చార్జీల భారం మోపడం వల్ల పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలు, ఇతర వ్యాపారులు యూపీఐ చెల్లింపులను నిరాకరించి "నగదు ఇవ్వండి" అని చెప్పే పరిస్థితి ఏర్పడుతోందని మిరుదొడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్ర రాజిరెడ్డి. మండిపడ్డారు.ఒకవైపు యూపీఐ విని యోగంలో భారత్ నంబర్ వన్ అని కేంద్ర బీజేపీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ, మరోవైపు ఎం డి ఆర్ చార్జీల పేరుతో వ్యాపారులను, చివరకు సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం దారుణమన్నారు.బ్యాంకుల్లో నగదు సరిగా దొర కదు.. యూపీఐ చెల్లిస్తామంటే వ్యాపారులు తీసు కోరు.. మరి సామాన్యుడు తన అవసరాలు ఎలా తీర్చుకోవాలి? అని ప్రశ్నించారు.2016లో నోట్ల రద్దు సమయంలో బ్లాక్‌మనీని బయటకు తీస్తామని చెప్పి ప్రజలను బ్యాంకులు, ఏటీఎంల ముందు క్యూలలో నిలబెట్టి ప్రాణాలు పోయే పరిస్థితి తెచ్చారని, కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి బ్లాక్‌మనీని పట్టుకున్నట్టు ప్రజలకు స్పష్టమైన సమాధానం లేదని విమర్శించారు.నోట్ల రద్దుతో ప్రజలను ఇబ్బంది పెట్టారు.. ఇప్పుడు ఎండి ఆర్ చార్జీల పేరుతో మరోసారి ప్రజల జేబులకు కోత పెడుతున్నారు. బీజేపీ ప్రభుత్వం మాటల్లో డిజిటల్ ఇండియా.. చేతల్లో ప్రజలపై ఆర్థిక భారం అని నర్రా రాజిరెడ్డి ఘాటుగా విమర్శించారు.

పొలంపల్లి డేకోర్ పేపర్ మిల్లు బూడిదతో పశువులకు తీవ్ర అస్వస్థత,

- రైతన్న ఆవేదన

అక్టోబర్ 11 ప్రజా వాయిస్ చేగుంట తెలంగాణ లోని మెదక్ జిల్లా చేగుంట మండలంలోని పొలంపల్లి ప్రాంతంలో ఉన్న డేకోర్ పేపర్ మిల్లు నుంచి వెలువడుతున్న బూడిద, ధూళి సమీపం లోని గడ్డి భూములపై పడుతోంది. ఈ బూడిద పేరుకుపోయిన గడ్డిని మేయడం వల్ల పశువులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయని స్థానిక పొలంపల్లి పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం సరైన కాలుష్య నివారణ పై చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తుతోందని వారు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పరిశ్రమ కాలుష్యాన్ని అరికట్టాలని, పశువుల ప్రాణాలను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు,

ఆర్అండ్ఆర్ హామీలు ఏమయ్యాయి?

- మాట ఇచ్చారు.. న్యాయం కోసం ఎదురుచూస్తున్నాం!
- జల్లారం మాజీ సర్పంచ్ జగన్నాథుల హరీష్ ప్రశ్నలు

ప్రజా వాయిస్ రామగిరి మండలం జల్లారం గ్రామంలో ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి సంబంధించి అర్హులైనప్ప టికీ పరిహారం అందలేదని పేర్కొంటున్న కుటుంబాలకు న్యాయం చేయాలని గ్రామ మాజీ సర్పంచ్ జగ న్నాథుల హరీష్ కోరారు. మిస్సింగ్ జాబితాలో ఉన్నవారికి ప్యాకేజీ ఇప్పిస్తామని, 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు ఎక్స్‌గ్రేషియా అందేలా చూస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ప్రశ్నించారు.ఓట్లు వేసి గెలిపించిన ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. పక్కా ఇళ్లకు నోచుకోక దెబ్బతిన్న ఇళ్లలో, చెట్ల కింద జీవించాల్సిన పరి స్థితులు ఎందుకు ఎదురవుతున్నాయని ప్రశ్నించారు. ఆర్అండ్ఆర్ పరిహారం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని, ఇచ్చిన హామీలను అమలు చేసి బాధితులకు న్యాయం చేయాలని జగన్నాథం హరీష్ డిమాండ్ చేశారు.

రోడ్లన్నీ గుంతలమయం.... పట్టించుకోని అధికార యంత్రాంగం

- రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు
- రోడ్లు బాగు చేయాలని ఆవేదన

ప్రజా వాయిస్, పాపన్నపేటపాపన్నపేట మండల వ్యాప్తంగా రోడ్లు గుంతలమయంగా మారినప్పటికీ, అధి కారుల నుంచి గానీ, ప్రజాప్రతినిధుల నుంచి గానీ ఎలాంటి స్పందన కరువైందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలంలో ఈ గుంతల్లో నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు తరచూ కిందపడి గాయాలపాలవుతున్నారని, రాత్రి సమయాల్లో ప్రయాణించడం మరింత ప్రమాదకరంగా మారిందని ప్రజలు వాపోతున్నారు.మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల మధ్య రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సులు, ఆటోలు కూడా పాడైపోతు న్నాయని డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి, తక్షణమే రోడ్లకు మరమ్మతులు చేపట్టి కొత్త కార్పెటింగ్ పనులు ప్రారంభిం చాలని ప్రజలు కోరుతున్నారు.

ఉద్యోగం ఉన్నవారికే మళ్లీ ఉద్యోగాలా?

- పెన్షన్ తో పాటు భారీ వేతనాలా?.
- నిరుద్యోగులకు అవకాశాలేవీ!
- మైనార్టీ గురుకులాల నుంచి ప్రభుత్వ శాఖల వరకు రిటైర్డ్ ఉద్యోగుల పునర్నియామకాలపై చర్చ
- ఔట్ సోర్సింగ్ నియామకాలపై సమగ్ర విచారణ జరపాలని నిరుద్యోగ, విద్యార్థి సంఘాల డిమాండ్

ప్రజా వాయిస్ ప్రత్యేక కథనం/వికారాబాద్ బ్యూరో: తెలంగాణలో నిరుద్యోగ సమస్య మరోసారి చర్చనీయాంశంగా మారుతోంది. ఒక వైపు ఉన్నత చదువులు పూర్తి చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేలాది మంది యువత ఏళ్ల తరబడి పోటీ పరీక్షలకు సిద్ధ మవుతుండగా.. మరోవైపు ప్రభుత్వ పరిధిలోని కొన్ని సంస్థల్లో పదవీ విరమణ చేసిన ఉద్యోగులు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో తిరిగి విధులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు నిరుద్యోగ సంఘాల నుంచి వినిపిస్తు న్నాయి. ఇప్పటికే పెన్షన్ పొందుతున్న వారికి తిరిగి ఉద్యోగాలు కల్పించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

పెన్షన్ తో పాటు వేతనం.. న్యాయమేనా?

మైనార్టీ గురుకుల విద్యాసంస్థల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచే స్తున్న కొందరు రిటైర్డ్ ఉద్యోగులకు నెలకు రూ.50 వేలకుపైగా వేతనం అందడంతోపాటు కారు, ఇతర అలవెన్సులు కూడా లభిస్తు న్నాయని నిరుద్యోగ, విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ సేవల నుంచి పదవీ విరమణ చేసి పెన్షన్ పొందుతున్న వారికి తిరిగి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే, ఉద్యోగాల కోసం ఎదు రుచూస్తున్న యువతకు అవకాశాలు తగ్గిపోతాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే, పెన్షన్ పొందుతున్న ప్రతి రిటైర్డ్ ఉద్యోగికి తిరిగి ఉద్యోగం చేయడం చట్టవిరుద్ధమని చెప్పలేం. సంబంధిత నియామక నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వులు, ఒప్పంద షరతుల ఆధారంగా అర్హతను పరిశీలించాల్సి ఉంటుంది. అందువల్ల ఈ నియామకాల చట్టబద్ధత, వేతనాలు, అలవెన్సులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

మైనార్టీ గురుకులాల్లో విచారణ జరపాలి

మైనార్టీ గురుకుల పాఠశాలల్లోనే కాకుండా, మైనార్టీ గురుకులాల ప్రధాన కార్యాలయంలోనూ రిటైర్డ్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తు న్నారనే అంశంపై సమగ్ర పరిశీలన జరపాలని నిరుద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విజిలెన్స్ విభాగంలోనూ రిటైర్డ్ ఉద్యోగుల నియామకాలపై విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా నియా మకాలు జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతు న్నాయి.తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ పరి ధిలోని సంస్థల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల వివరాలను సేకరించాలని, వారి నియామక ఉత్తర్వులు, వేతనాలు, పెన్షన్ అర్హతలను పరిశీలించాలని సంఘాలు సూచిస్తు న్నాయి.

నిరుద్యోగుల భవిష్యత్తుకు భరోసా ఏది?

డిగ్రీలు, పీజీలు, వృత్తివిద్యా కోర్సులు పూర్తి చేసిన యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తోంది. నోటిఫికేషన్ల కోసం ఆశగా ఎదురుచూస్తూ, పోటీ పరీక్షల శిక్షణకు డబ్బులు ఖర్చు చేస్తూ అనేక మంది ఆర్థిక, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఉద్యోగాలు లభించక కొందరు తీవ్ర నిరాశకు గురవుతున్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి.ఈ నేపథ్యంలో పదవీ విరమణ చేసిన వారికి తిరిగి ఉద్యోగాలు కల్పించడంపై ప్రభుత్వం పునరాలో చించాలని, అవసరమైన పోస్టులను అర్హులైన నిరు ద్యోగులతో భర్తీ చేయాలని విద్యార్థి, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. అనుభవం అవసర మైన ప్రత్యేక పోస్టులకు నియామకాలు చేపట్టాల్సి వచ్చినా, పారద ర్శక విధానాన్ని అనుసరించి నిరుద్యోగులకు సమాన అవకాశాలు కల్పించాలని సూచిస్తున్నాయి.

ప్రభుత్వం స్పందించాలి.. పారదర్శకత పాటించాలి

రిటైర్డ్ ఉద్యోగుల పునర్నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సమీక్ష చేపట్టాలని నిరుద్యోగ జేఏసీ డిమాండ్ చేస్తోంది. నిబంధన లకు విరుద్ధంగా నియామకాలు జరిగినట్లు తేలితే వాటిని రద్దు చేసి, అర్హులైన నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని కోరుతోంది. పెన్షన్, పునర్నియామక వేతనం విషయంలో వర్తించే నిబంధనలను ఉల్లంఘించిన సందర్భాల్లో తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొంటోంది.ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు అవకా శాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత.నియామకాల వివరాలను బహిర్గతం చేసి, అర్హత, పారదర్శకత, సామాజిక న్యాయం ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? నిరుద్యోగుల ఆందోళనకు పరిష్కారం చూపుతుందా? అనేది వేచి చూడాలి.

ప్లాట్ల వివాదం.. తనను బెదిరిస్తున్నారని బాధితుడి ఆరోపణ

- మూడేళ్లుగా ప్లాట్లు అప్పగించలేదని ఆవేదన
- డబ్బులు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని వేడుకోలు

ప్రజా వాయిస్ టేక్మాల్: టేక్మాల్ మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద పెట్రోల్ బంకు పక్కన ఉన్న వెంచర్‌లో రెండు ప్లాట్ల కోసం డబ్బులు చెల్లించి మూడేళ్లు గడుస్తున్నా, ఇప్పటివరకు ప్లాట్లు అప్పగించలేదని గ్రామానికి చెందిన ఎండీ మతిన్ ఆరోపిం చారు. తనకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను ఆయన కోరుతున్నారు.మతిన్ తెలిపిన వివరాల ప్రకారం.. కాజా మైనుద్దీన్ సిరాజ్ అనే వ్యక్తికి రెండు ప్లాట్లకు సంబంధించిన డబ్బులు చెల్లించినప్పటికీ, ఇప్పటివరకు తనకు ప్లాట్లు చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, తాను డబ్బులు చెల్లించిన ప్లాట్లలో ఒకే ప్లాట్‌ను ఇతర వ్యక్తులకు కూడా విక్రయించినట్లు తనకు తెలిసిందని ఆరోపించారు.ఈ విషయంపై పలుమార్లు డబ్బులు తిరిగి ఇవ్వాలని లేదా ఒప్పందం ప్రకారం ప్లాట్లు అప్పగించాలని కోరినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని మతిన్ పేర్కొన్నారు. దీంతో మూడేళ్లుగా తాను ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని వాపోయారు.

పోలీసుల ద్వారా బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపణ

ఈ ప్లాట్ల వ్యవహారంలో తాను ఇప్పటివరకు పోలీసులను ఆశ్రయించలేదని మతిన్ తెలిపారు. అయితే, కాజా మైనుద్దీన్ సిరాజ్ అల్లాదుర్గ్, టేక్మాల్ పోలీసులను ఆశ్రయిస్తూ, వారి ద్వారా తనను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ తెలియాల్సి ఉంది.

న్యాయం చేయాలని బాధితుడి విజ్ఞప్తి

మూడేళ్లుగా కొనసాగుతున్న ప్లాట్ల వివాదంపై సంబంధిత అధికారులు స్పందించి, పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని ఎండీ మతిన్ కోరుతున్నారు. తాను చెల్లించిన డబ్బులు తిరిగి ఇప్పించడమో, ఒప్పందం ప్రకారం ప్లాట్లు అప్పగించేలా చర్యలు తీసుకోవడమో చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ వ్యవహారంలో సంబంధిత పత్రాలను పరిశీలించి, ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత వాస్తవాలను నిర్ధారించి తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నారు.

గ్రామాల పేర్ల బోర్డులు ఏవీ?

- సూచిక బోర్డులు లేక వాహన దారుల అవస్థలు
- కల్వర్టు పక్కన సేఫ్టీ ర్యాంపు లేక ప్రమాద భయం

ప్రజా వాయిస్ | కోనరావుపేట / సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిపై గ్రామాల పేర్లను తెలిపే సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రానికి చేరుకునే మార్గంలో ఎక్కడా గ్రామాల పేర్ల బోర్డులు కనిపిం చకపోవడంతో ఏ గ్రామం మీదుగా వెళ్తున్నారో, ఏ మార్గంలో ముందుకు వెళ్లాలో తెలియక వాహన దారులు అయోమయానికి గురవుతున్నారు.గ్రా మాల పేర్ల బోర్డులు ఏవీ?సూచిక బోర్డులు లేక వాహనదారుల అవస్థలుకల్వర్టు పక్కన సేఫ్టీ ర్యాంపు లేక ప్రమాదభయంప్రజా వాయిస్ | కోన రావుపేట / సిరిసిల్లరాజన్న సిరిసిల్ల జిల్లా కోనరా వుపేట మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిపై గ్రామాల పేర్లను తెలిపే సూచిక బోర్డులు లేకపోవ డంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రానికి చేరుకునే మార్గంలో ఎక్కడా గ్రామాల పేర్ల బోర్డులు కనిపించకపోవడంతో ఏ గ్రామం మీదుగా వెళ్తున్నారో, ఏ మార్గంలో ముందుకు వెళ్లాలో తెలియక వాహనదారులు అయోమయా నికి గురవుతున్నారు.

దారి చూపే బోర్డులు కరువు

ప్రధాన రహదారిపై గ్రామాల పేర్లను సూచించే బోర్డులు ఏర్పాటు చేయకపోవడం ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. ముఖ్యంగా ఈ ప్రాంతానికి కొత్తగా వచ్చే వాహనదారులు సరైన మార్గాన్ని గుర్తించలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బీ) అధికారులు స్పందించి రహదారిపై అవ సరమైన చోట్ల గ్రామాల పేర్లతో కూడిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతు న్నారు.

కల్వర్టు వద్ద రక్షణ చర్యలేవీ?

మరోవైపు కోనరావుపేట సరిహద్దులోని కల్వర్టు వద్ద తాత్కాలిక నిర్మాణం చేపట్టినప్పటికీ, దాని పక్కన భద్రత కోసం అవసరమైన సేఫ్టీ ర్యాంపు నిర్మించకపోవడం వాహనదారులకు ప్రమాదక రంగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై ప్రయాణించే వాహనదా రులు అప్రమత్తంగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొంటున్నారు.

అధికారులు స్పందించాలి

గ్రామాల పేర్ల సూచిక బోర్డుల ఏర్పాటు, కల్వర్టు వద్ద సేఫ్టీ ర్యాంపు నిర్మాణం వంటి పనులను సంబంధిత అధికారులు వెంటనే చేపట్టాలని వాహ నదారులు, స్థానికులు కోరుతున్నారు. ప్రయాణి కుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆర్ అండ్ బీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పోడు భూముల్లో ప్లాంటేషన్ చిచ్చు!

- అటవీశాఖ–గిరిజనుల మధ్య ముదురుతున్న వివాదం
- జోక్యం చేసుకోని ప్రజాప్రతినిధులపై ఆగ్రహం

ప్రజా వాయిస్ వేమనపల్లి/ మంచిర్యాలమంచిర్యాల జిల్లాలో చామన పల్లి గ్రామములోని పోడు భూముల వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. వేమనపల్లి మండలం చామనపల్లి శివారులోని సర్వే నంబర్ 67, కంపార్ట్‌మెంట్లు 125, 126లో చేపట్టిన ప్లాంటేషన్ పనులను కోణంపేట గిరిజనులు అడ్డుకున్నారు. 2004కు ముందునుంచే తమ పూర్వీకులు ఈ భూముల్లో సాగు చేస్తున్నారని, గతంలో సర్వే చేసి మ్యాపులు ఇచ్చినా పోడు పట్టాల ప్రక్రియలో తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కన్నెపల్లి మండలం లింగాల, కోటపల్లి మండలం రాజారం గ్రామాల్లోనూ అటవీశాఖకు, గిరిజనులకు మధ్య వివాదాలు చోటుచేసుకున్నాయని బాధితులు పేర్కొంటున్నారు. అటవీ అధికారులు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని గిరిజనులు ఆరోపిస్తుండగా, నిబంధనల ప్రకారమే పనులు చేపడుతున్నామని నీల్వాయి రేంజర్ ఆఫీజోద్దీన్ తెలిపారు. ఆధారాలు ఉంటే చూపించాలని, పనులకు అడ్డుపడితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

న్యాయం చేసేదెవరు?

పోడు భూముల వివాదాలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని గిరిజ నులు కోరుతున్నారు. సమస్యలు పెరుగుతున్నా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని విమర్శిస్తున్నారు. అటవీ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో భూముల రికార్డులు పరి శీలించి వివాదానికి పరిష్కారం చూపాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కరెంట్ హెల్పర్‌గా మారిన గోసాన్ పల్లి సర్పంచ్..!

- గ్రామ పండుగ వేళ సేవా స్ఫూర్తి
- విధి నిర్వహణలో కార్మికులకు చేదోడువాదోడు

ప్రజా వాయిస్/దుబ్బాక: గ్రామానికి ప్రథమ పౌరుడిగా ఎన్నికైనా.. తనకు తెలిసిన పనిని చేయడంలో మాత్రం వెనుకడుగు వేయలేదు ఆ సర్పంచ్. పండుగ వేళ గ్రామంలో విద్యుత్తు దీపాల ఏర్పాటుకు స్వయంగా నడుం బిగించి కార్మికులకు సహాయకుడిగా మారారు. ఆయనే దుబ్బాక మండల పరిధిలోని గోసాన్ పల్లి గ్రామ సర్పంచ్ మాదుగుల నర్సింలు గ్రామంలో బతుకమ్మ పండుగ ప్రారంభ సంబరాల నేపథ్యంలో వీధి దీపాల ఏర్పాట్లు చేపట్టారు. గ్రామ రహదారులకు ఇరువైపులా విద్యుత్తు దీపాలను అమర్చే పనులు జరుగు తుండగా.. సర్పంచ్ నర్సింలు స్వయంగా అక్కడికి చేరుకుని విద్యుత్తు సిబ్బందికి సహక రించారు. గతంలో విద్యుత్తు మరమ్మతుల పనుల్లో అనుభవం ఉండటంతో.. తనకు తెలిసిన పనే కదా అని భావించి కార్మికులకు చేదోడువాదోడుగా నిలిచారు.తెలిసిన పనిని చేయడంలో ఆనందం గతంలో తాను విద్యుత్తు మరమ్మతుల పనులు చేసేవాడినని, ప్రస్తుతం ప్రజలు తనకు సర్పంచ్‌గా సేవ చేసే అవకాశం కల్పించారని నర్సింలు తెలిపారు. తనకు తెలిసిన పనిలో కార్మికులకు సహాయం చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. పదవి ఏదైనా గ్రామ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని ఆయన అభిప్రాయపడ్డారు.గ్రామ అభివృద్ధితోపాటు పండుగల సమయంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనలోనూ ముందుండటం పలువురిని ఆక ట్టుకుంది. ప్రజాప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తూనే.. అవసరమైన చోట స్వయంగా శ్రమిస్తూ సేవా స్ఫూర్తిని చాటిన సర్పంచ్ నర్సింలు తీరు గ్రామస్థుల దృష్టిని ఆకర్షించింది.

అధికారుల విధి నిర్వహణకి నాయకులే అడ్డం!?

- నిజాయితీగా పనిచేసే ఉద్యోగస్తులకు తలనొప్పిగా రాజకీయం!
- సామాన్యుడికి న్యాయం దొరికే పరిస్థితి లేక ఇబ్బందులు!?
- అక్రమ దందాల వారికి కల్ప వృక్షంలో మారిన పేట రాజకీయం!?
- రోజు రోజుకి బరితెగిస్తున్న మాఫియా ముఠా సభ్యులు!
- విధులు కొనసాగించాలో రాజకీయ నాయకులకు వత్తాసు పలకాలో తెలియక తికామక!?

ప్రజా వాయిస్ అశ్వారావుపేట రాష్ట్రంలో నిజాయితీగా పనిచేసే ప్రభుత్వ ఉద్యోగస్తులకు రాజకీయ నాయకులే అడ్డంకులుగా మారారని విధి నిర్వహణలో భాగంగా తలనొప్పులు తీసుకొస్తున్నారని సామాన్యుడికి న్యాయం దొరికే పరిస్థితి లేక కార్యాలయాలు చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న ఫలితం మాత్రం శూన్యమని చెప్పుకోవచ్చు. అక్రమ దందాల నిర్వహించే వారికి రాజకీయ ఒక కల్ప వృక్షంలో మారిందని రోజు రోజుకి బరితెగిస్తున్న మాఫియా ముఠా సభ్యులకు బ్రేకులు వేసే విధానం లేక పోవడంతో వారికి నచ్చిన రీతిలో నడుచుకోవడమే కాకుండా అధికారులను సైతం ఇబ్బందులకు గురి చేయటంతో విధులు కొనసాగించాలో లేక రాజకీయ నాయకులకు వత్తాసు పలకాలో తెలియక అధికారులు తికమక పడుతున్న సందర్భాలు అనేకంగా కనిపిస్తున్నాయి. నేటికీ ప్రభుత్వ కార్యాలయాల్లో కొద్దో గొప్ప నిజాయితీగా పని చేస్తున్న అధికారుల వల్లనే పనులు జరుగుతున్నప్పటికీ వారి విధి నిర్వహణకు కొందరు బ్రేకులు వేయించడంతో కార్యచరణం కాస్త కుంటూ పడిందని చెప్పుకోవచ్చు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని నిత్యం ఇసుక మాఫియా మట్టి మాఫియా అక్రమ బియ్యం తరలింపు ఇంధనం నిల్వలు ఆహారపు కొరతలు కొలతల లో తేడాలు ధరల పట్టికలో మార్పులు అనేక అక్రమాలపై నిగా పెట్టవలసిన అధికార యంత్రం మౌనంగా ఉండటం గల కారణం రాజకీయ నాయకులు అని చెప్పుకోవచ్చు. పట్టణంలో ఏదైనా బజార్లో విని యోగదారులకు వ్యాపారస్తులకు మధ్య ఓ చిన్న పార్టీ గొడవలు సంభవిస్తే వెంటనే రాజకీయ నాయకులు ప్రత్యక్షమై వ్యాపారస్తుల పక్షాన నిలబడి వినియోగదారుల కు అన్యాయం జరిపించడం సర్వసాధారణమైంది. న్యాయం కోసం రక్షణ శాఖను సంప్రదిస్తే స్టేషన్ పరిధిలో ఉన్న అధికారులు కూడా నాయకులకు వత్తాసు పలికి ఫిర్యాదుదారుడుపై తిరిగి కక్షాదింపులు కొనసాగించడం షరామాములే! అంతేకాకుండా అర్ధరాత్రి సమయంలో అక్రమ వ్యాపారాలపై సమాచారం తెలిసిన వారిని కస్టీడీలోకి తీసుకున్న వెంటనే పలు నాయకులు తమ బల ప్రయోగాన్ని ప్రదర్శించి అధికారులను ఇబ్బందులకు గురిచేసి అక్రమ వ్యాపారస్తులను స్వేచ్ఛ పావురాల వదిలేయటం అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరించడం నిత్యం జరుగుతున్న కార్యక్రమాలు ఏదైనా ప్రమాదవశాత్తు వినియోగదారులకు నష్టం కలిగించిన సందేశం కనిపిస్తే దానిపై స్పందించాల్సిన వారే తిరిగి కఠినంగా వ్యవహరించడమే కాకుండా కక్ష సాధింపులకు ప్రయత్నం చేయటం వల్ల బాధితుడు ప్రయత్నించటం మానేస్తున్నాడని ప్రయత్నించిన ఫలితం శూన్యం అని తెలుసుకొని విరమించుకోవడం కామన్ పాయింట్ల మారింది.

అర్ధరాత్రి ఇసుక మట్టి అక్రమ తోలకాలలో అధికారుల పాత్ర సామాన్యుడు కంటే 50% తక్కువే!

అశ్వారావుపేట పట్టణంలోని అర్ధరాత్రి సమయంలో అక్రమ ఇసుక మట్టి తరలించడంలో కొందరు మట్టి మాఫియా కి వెన్నతో పెట్టిన విద్యగా మారింది. ఇటువంటి సంఘటనలు జరిగిన ప్రదేశానికి అధికారులకు వెళ్లి వారిపై చర్యలు తీసుకునే దమ్ము ధైర్యం లేదనే చెప్పుకోవచ్చు. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్న సందర్భంలో సామాన్యులు అధికారులకు సమాచారం ఇచ్చిన స్పందించరు కాదు కదా! తిరిగి వారిపై యుద్ధం సైతం ప్రకటించే పరిస్థితి కనిపిస్తుందని కొందరు బాధితులు సైతం మండిపడుతుంటారు. అధికారులకు లక్షల్లో జీతాలు తీసుకుంటున్న విధినిర్వహణ కొనసాగించే సందర్భంలో అనేక ఇబ్బందులు ఆటంకాలు ఎదురవుతాయని భావనతో వారు కనీస ధర్మం ప్రకారం విధులు కొనసాగించకుండా వారి సొంత లాభం కోసం పనిచేయటం నిత్యం జరుగుతున్న నిదర్శనం అంతేకాకుండా సమాచారం ఇచ్చినా స్పందించలేని పరిస్థితిలో అధికారులు ఉంటున్నారని సంఘటన స్థలానికి వెళ్లలేమని వెళ్లిన యెడల రాజకీయ నాయకులు ఒత్తుళ్లు ఉంటాయని పట్టుబడిన వెంటనే వారి వద్ద నుండి చరవాణి ద్వారా హెచ్చరికలు జారీ చేయడం సర్వసాధనమైనప్పటికీ విధి నిర్వహణ కొనసాగించే నిజాయితీ అధికారుల సైతం అవినీతిగా మారటం ఈ ప్రజాస్వామ్యం చేసుకున్న దుర్భర పరిస్థితిని కొందరు సీనియర్ సిటిజన్లో సైతం మండిపడుతున్న పరిస్థితి కనిపిస్తూనే ఉంది.

నిత్యం సంబరాల కనిపిస్తున్న పేట రక్షణ శాఖ నిలయం!

పేట పట్టణంలో జరుగుతున్న అక్రమాలకు రాజకీయ నాయకులే ప్రధాన సూత్రధారుల వ్యవహరించడమే కాకుండా నిజాయితీగా పని చేస్తున్న ప్రభుత్వ అధికారులకు అడ్డంకులు తేవటం మాట వినకపోతే బదిలీ చేపిస్తామని బెదిరించడం అంతేకాకుండా సమయం సందర్భాన్ని బట్టి మంత్రివర్యులు దృష్టికి తీసుకువెళ్ళటం పంచాయతీలు వారి వద్ద పెట్టటం వారి నుండి అధికారులకు అక్షింతలు చల్లించడం వంటి కార్యక్రమాలు రాజకీయ నాయకులు చోటామోటా కలిగిన వారే చేయించడం సర్వసాధారణమైంది. నిజంగా నిజాయితీగా విధులు నిర్వహిస్తామనుకున్న అధికారులకు అటువంటి వారితో పెద్ద తలనొప్పిగా మారటమే కాకుండా ఎందుకు ఇటువంటి కార్యక్రమాలకు వీరు కోరుకుంటున్నారని వారికి వారే ప్రశ్నించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని నిజానికి సామాన్యుడు పక్కన నిలబడి పనిచేసే నాయకుడు కనిపించడే కానీ అక్రమదారులు వెంట ఉండటంతో అశ్వారావుపేట రక్షణ శాఖ నిలయం నిత్యం రద్దీగానే కొనసాగుతుందని దీనికి ప్రధాన సూత్రధారులు అశ్వారావుపేట రాజకీయ నాయకులే అని సోషల్ మీడియా వేదికగా భారీగా ప్రచారాలు కొనసాగుతున్నాయి. ఎప్పుడు చూసినా ప్రభుత్వ ఉద్యోగులు బిజీ బిజీగా కాలం గడుపుతున్నారే కానీ సామాన్యుడికి మాత్రం న్యాయం జరిగే రోజులు కనిపించడం లేదని ఏ ప్రభుత్వం వచ్చినా వారి వారి ఉనికిని కాపాడుకునేందుకు రాజకీయ నాయకులు విష ప్రయత్నాలు చేస్తారే తప్ప సామాన్య ప్రజలకు న్యాయం జరిగే పరిస్థితి కనిపించడం లేదని పట్టణ ప్రజలు తీవ్రంగా ప్రభుత్వంపై విమర్శలను కొనసాగిస్తున్నారు.

విద్యుత్, సాగునీరు ఇవ్వలేని మంత్రి జిల్లాకు ఉండడం సిగ్గుచేటు

- ప్రభుత్వ వైఫల్యంతోనే జిల్లాలో కరువు తీవ్రం
- నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి పరిహారం చెల్లించాలి
- కాంగ్రెస్ నుంచి భారీగా బిజెపిలో చేరికలు
- జిల్లా బిజెపి అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి

ప్రజా వాయిస్,సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లాలో సీనియర్ మంత్రిగా, క్యాబినెట్ లోనే సీనియర్ మంత్రి అయిన దామోదర్ రాజనర్సింహ ఈ జిల్లా నుంచి ప్రతినిత్యం వహించడం సిగ్గుచేటు అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తీవ్రంగా విమర్శించారు. చౌటాకూర్ మండల పరిధిలోని శివంపేటలో వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బీబీ పాటిల్ , జిల్లా అధ్యక్షురాలు గోదావరి పార్టీ కండువా వేసి వారిని స్వాగతం గా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలినో ప్రభావం స్పష్టంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు ముందే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ రాష్ట్ర మంత్రులు దానిపై దృష్టి పెట్టకుండా కేవలం ఎంత సంపాదించాలని దానిపైన మాత్రంమె దృష్టి పెట్టడం మూలంగా జిల్లాలో కరువు పరిస్థితి నెలకొందన్నారు. సింగూరు కాలువలతో పాటు కట్ట మరమ్మత్తులు చేస్తామన్న కారణంగా ప్రాజెక్టులో ఉన్న నీటిని పూర్తిగా దిగువకు వదిలేశారన్నారు. రెండేళ్లుగా కాలువ పనులు పూర్తికాకపోవడమే కాకుండా కనీసం 10 శాతం పనులు కూడా పూర్తి చేయలేదన్నారు. ఫలితంగా రెండేళ్లపాటు రైతులు తీవ్రంగా కాలువలలో సాగునీరు రాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనికి ప్రధాన కారణం జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ అసమర్థత అన్నారు. ఎస్సారెస్ ప్రక్రియ పై కూడా కాంగ్రెస్ చేస్తున్న అర్ధ రహితమైన ఆరోపణలను ఆమె కొట్టిపారేశారు. ప్రతి వ్యక్తి ఎక్కడ దేశంలో ఒక దిగే ఒకే దగ్గర ఓటు హక్కు ఉండాలన్నదే ప్రధాన ఉద్దేశం అని... దానికి అనుగుణంగానే ఎన్నికల కమిషన్ ఆ మేరకు చర్యలు తీసుకొని రెండు ఓట్లు ఉంటే ఒక ఓట్లు రద్దు చేయడం జరిగిందన్నారు. దీన్ని సాకుగా చేసుకొని ముస్లింల ఓట్లు తొలగించారని ఆరోపణ చేయడం సరైనది కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. సర్ నోటీస్ తనకు కూడా.. తన ఇంటి పేరు రెండు రకాలుగా ఉన్నందున నోటీసు ఇస్తే దానిని తాను వివరణ ఇచ్చుకొని సరి చేసుకున్నాను అన్న విషయాన్ని గోదావరి వివరించారు. మాజీ ఎంపీ బీబీ పాటీలు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఆయా రాష్ట్రాలలో అధికారంలోకి వస్తే అది ఓటు చోరీ కాదు ప్రజాస్వామ్యం అంటున్నారు.... మిగతా రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తే బిజెపి ఈవీఎంల ట్యాపరింగ్ చేసిందని విమర్శించడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. కొత్తగా చేరిన వారిని కలుపుకొని పార్టీ ఫస్ట్ కోసం కష్టపడి పని చేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ తో పాటు వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

చెరువు శిఖం భూమి కబ్జా.!

- కోదాడ పెద్ద చెరువులో ఎకరం భూమి ఆక్రమణ
- అక్రమంగా భవన నిర్మాణ పనులు
- అధికారుల నిర్లక్ష్యంపై మత్స్యకారుల ఆగ్రహం
- విలేకరుల సమావేశంలో మత్స్య సంఘం చైర్మన్ నాగేంద్రబాబు ఆరోపణలు

ప్రజా వాయిస్,అనంతగిరి: వందలాది మంది మత్స్యకారుల జీవనాధారమైన కోదాడ పెద్ద చెరువు శిఖం భూమిపై అక్రమార్కుల కన్ను పడింది. అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం పరిధిలో ఉన్న ఈ చెరువుకు చెందిన సుమారు ఎకరం శిఖం భూమిని ఆక్రమించి భవన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. చెరువు భూమి ఆక్రమణకు గురవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మత్స్య సంఘం చైర్మన్ నాగేంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

మత్స్యకారుల జీవనోపాధికి ముప్పు

చెరువు శిఖం భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చెరువు విస్తీర్ణం తగ్గడంతోపాటు నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతింటుందని నాగేంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల చెరువుపై ఆధారపడి జీవిస్తున్న వందలాది మత్స్యకార కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. భవిష్యత్తులో వరద ముంపు సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉందని హెచ్చరించారు.

నాయకుల అండదండలతోనేనా.?

కొందరు నాయకుల అండదండలతోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని నాగేంద్రబాబు పేర్కొన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించకపోవడం వల్లే కబ్జాదారులు యథేచ్ఛగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. చెరువు భూముల పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో మరిన్ని ఆక్రమణలు జరిగే ప్రమాదం ఉందన్నారు.

కలెక్టర్ స్పందించాలి

జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చెరువు శిఖం భూమి ఆక్రమణపై సమగ్ర విచారణ జరిపించాలని నాగేంద్రబాబు, మత్స్యకారులు డిమాండ్ చేశారు. ఆక్రమణలు నిజమని తేలితే అక్రమ నిర్మాణాలను తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మత్స్యకారుల జీవనాధారమైన చెరువును కబ్జాల నుంచి కాపాడేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

సొంత నిధులతో బస్టాండ్‌కు మరమ్మతులు

- మానవత్వాన్ని చాటుకున్న ముల్కనూర్ ఉపసర్పంచ్ మమత బాలకృష్ణ

ప్రజా వాయిస్ భీమదేవరపల్లి. ప్రజా సమస్యల పరిష్కారంలో తన వంతు బాధ్యతగా ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కాసుగోని మమత బాలకృష్ణ ముందడుగు వేశారు. ముల్కనూర్ బస్టాండ్‌లో గుంతల కారణంగా ప్రయాణికులు, ఆర్టీసీ బస్సుల రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి, తన సొంత నిధులతో మరమ్మతులు చేయించారు.గతంలో రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా బస్టాండ్ పక్కన నూతన మురుగునీటి కాలువలు నిర్మించడంతో బస్సులు బస్టాండ్‌లోకి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బస్టాండ్‌లో గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులు కూడా అవస్థలు పడుతున్నారు.ఈ సమస్యను గుర్తించిన ఉపసర్పంచ్ మమత బాలకృష్ణ సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించి, ప్రయాణికులకు, బస్సుల రాకపోకలకు ఇబ్బందులు తగ్గేలా చర్యలు తీసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకారం అందించిన ఆమెను స్థానికులు అభినందిస్తున్నారు.

మేడిపల్లి కరెంటు కష్టాలకు పరిష్కారం!

- గ్రామస్తుల గోడు విన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.
- వెంటనే స్పందన- ఎంపీకి మేడిపల్లి గ్రామస్తుల ప్రత్యేక కృతజ్ఞతలు

మొయినాబాద్ (ప్రజావాయిస్): విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న మేడిపల్లి గ్రామంలోని ఒకటో వార్డు ప్రజలకు ఊరట కల్పించేలా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పందించారు.తమ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ఎంపీని కలిసి మొరపెట్టుకోగా, వారి ఇబ్బందులను తన ఇబ్బందులుగా భావించిన ఎంపీ వెంటనే స్పందించి సంబంధిత విద్యుత్ శాఖ డీఈతో ఫోన్‌లో మాట్లాడారు.గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించే దిశగా వీర హనుమాన్ టెంపుల్ సమీపంలో మూడు ట్రాన్స్‌ఫార్మర్లు, 20 విద్యుత్ స్తంభాలు, కేబుల్ వైర్ల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. తమ సమస్యను ఎంపీ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి, పరిష్కారానికి చొరవ చూపడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఎంపీకి కృతజ్ఞతలు

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి పరిష్కారానికి కృషి చేసిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మేడిపల్లి గ్రామ ప్రజల తరఫున, గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీనివాస్ , వార్డు సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్కాపురం శ్రీనివాస్, ఒకటో వార్డు సభ్యురాలు పి. మమతా రమేష్, మూడో వార్డు సభ్యుడు కావలి నవీన్ కుమార్, ఆరో వార్డు సభ్యుడు కొత్తపల్లి బాలరాజ్, ఏడో వార్డు సభ్యుడు బట్టు శ్రీశైలం, తొమ్మిదో వార్డు సభ్యుడు చీమల మధుకర్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

జడల అశోక్ మృతి మిస్టరీ

- డాగ్స్ గాలించినా దొరకని మృతదేహం
- రహదారిపై గ్రామస్థుల ధర్నా
- "నిజాలు తెలిసినా పోలీసులు చెప్పడం లేదు"
- ఆజంనగర్ వాసుల ఆవేదన
- యమనపల్లి రహదారిపై ఆందోళన

కాటారం, ప్రజా వాయిస్: మండలం ఆజంనగర్‌కు చెందిన జడల అశోక్ మృతి మిస్టరీగా మారింది. భూపాలపల్లి ఎస్పీ ఆదేశాలతో ఈరోజు మధ్యాహ్నం మూడు గంటల నుంచి పోలీసు డాగ్స్‌తో గాలింపు చేపట్టినా మృతదేహం ఆచూకీ లభించలేదు. దీంతో ఆగ్రహించిన కుటుంబసభ్యులు, గ్రామస్థులు యమనపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు.అశోక్ అందరితో సన్నిహితంగా ఉండేవాడని ఈ దుర్భర ఘటన బాధాకరమని గ్రామస్థులు అంటున్నారు. అలాంటి వ్యక్తి మృతిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని చెబుతున్నారు. పూర్తి నిజాలు తెలిసినా పోలీసులు వెల్లడించడం లేదని, వాస్తవాలను వెంటనే బయటపెట్టాలని ధర్నాలో పాల్గొన్నవారు డిమాండ్ చేశారు. మృతదేహం ఆచూకీ చెప్పేవరకు కదిలేది లేదని వారు స్పష్టం చేసినట్లు సమాచారం.ఈ ఘటనపై పోలీసులు ఏ కోణంలో దర్యాప్తు చేస్తున్నారనే విషయం ఇంకా తెలియాల్సి ఉంది. అశోక్ మృతికి అసలు కారణమేంటో, మృతదేహం ఎక్కడుందో తేల్చి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కోరుతున్నారు.

రైతు వేదిక మద్యం ప్రియులకు అడ్డ

- నీరుకుళ్ళ గ్రామపంచాయతీ ముందే ఖాళీ మద్యం సీసాలు
- గ్రామ అధికారి, పాలకవర్గం ఉన్నట్లా లేనట్లా..?

ప్రజా వాయిస్/ఆత్మకూరు హన్మకొండ రైతు వేదిక మద్యం ప్రియులకు అడ్డాగా మారింది రాత్రి వేళలో మద్యం తాగి కొందరు మద్యం రొయ్యలు మద్యం తాగి ఖాళీ సీసాలను పగలగొట్టడం కొంతకాలంగా కొనసాగుతుంది సంబంధిత గ్రామాధికారి. పట్టించుకోకుండా పాలకవర్గం నిద్రమత్తు ఉండడంతో ఈ అరాచకాలు కొనసాగుతున్నాయని గ్రామ ప్రజలు బహిర్గతంగా ఆరోపిస్తున్నారు హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామపంచాయతీ ముందే కాళీ మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి గ్రామపంచాయతీ సమీపంలోనే సాయంత్రం వేళలో కొందరు మద్యం ప్రియులు మద్యం సీసాలు బెల్ట్ షాపుల్లో కొనుక్కొని వాటిని తీసుకువచ్చి గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న రైతు వేదిక గద్దె పైనే కూర్చుని అక్కడే మద్యం సేవించి ఆ ఖాళీ సీసాలను గ్రామపంచాయతీ ముందు ఉన్న ఓ చెట్టు కింద వేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు ప్రజలు సమస్యలపై గ్రామపంచాయతీ కార్యాలయాలకు వస్తున్నందుకు వారికి ఈ కాళీ సీసాలు దర్శనమిస్తున్నాయి గ్రామపంచాయతీ చుట్టూ బెల్టు షాపులు ఎక్కువ ఉండడంతో మద్యం ప్రియులు వాటిని తీసుకువచ్చి నిత్యం ప్రజలు ఉండే రైతు వేదికల వద్ద మద్యం సేవిస్తూ ఖాళీ సీసాలు అక్కడే పడేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు గ్రామపంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ ఉదయం మేము గ్రామపంచాయతీ వద్దకు డ్యూటీకి వచ్చేసరికి ఇలాంటి ఖాళీ సీసాలు చాలా ఉంటున్నాయని వాటిని తీసుకువెళ్లి డంపింగ్ యార్డ్ లో వేస్తున్నామని వారు తెలుపుతున్నారు. బహిరంగంగా సాయంకాలంలో గ్రామపంచాయతీ పక్కనే మద్యం తాగుతున్న మద్యం ప్రియులపై వెంటనే స్థానిక అధికారులు ఆత్మకూరు పోలీస్ అధికారులు నిఘా ఉంచి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.

ఏరియా ఆసుపత్రిలో బాలిక మృతి

- అర్ధరాత్రి దాటినా ఆగని ధర్నా!
- అధికారుల తీరుపై భగ్గుమన్న బంధువులు!
- డాక్టర్, ఎస్ ఐలపై చర్యలకు గిరిజనుల డిమాండ్
- పరిహారం, ఉద్యోగం హామీతో ఆందోళన విరమణ

ప్రజా వాయిస్ | హుజూర్‌నగర్ | అక్టోబర్ 11హుజూర్ నగర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 12 ఏళ్ల బాలిక మృతి చెందడం హుజూర్‌నగర్‌లో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం నక్కగూడెం తండాకు చెందిన మల్లేశ్వరి అనారోగ్యంతో హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగు రోజులపాటు చికిత్స పొందింది. మెరుగైన వైద్యం కోసం సూర్యాపేటకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మృతదేహం తరలింపుపై ఆగ్రహం

తమకు సమాచారం ఇవ్వకుండా మృతదేహాన్ని తరలించారని, అంబులెన్సును ఆపి దారి మళ్లించారని, తమ ఫోన్లు తీసుకున్నారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. బాలిక మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని పేర్కొంటూ హుజూర్‌నగర్ ఇందిరా సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. సంబంధిత డాక్టర్, ఎస్ఐను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

తెల్లవారుజామున చర్చలు.. హామీలతో ధర్నా విరమణ

అర్ధరాత్రి దాటినా కొనసాగిన ఆందోళనపై అధికారులు చర్చలు జరిపారు. శనివారం తెల్లవారు జామున 4.40 గంటల ప్రాంతంలో ఆసుపత్రి ఇన్‌చార్జి, డీసీహెచ్ డాక్టర్ వెంకటేశ్వర్లు బాధిత కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం, తల్లిదండ్రుల అర్హతలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. అలాగే, ఎస్ఐపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హామీ ఇచ్చినట్లు ఆందోళనకారులు తెలిపారు.ఈ హామీలతో బాధిత కుటుంబ సభ్యులు, గిరిజన గ్రామస్తులు ధర్నా విరమించారు. అయితే, బాలిక మృతికి గల కారణాలు, వైద్యుల నిర్లక్ష్యం ఆరోపణలు, మృతదేహం తరలింపుపై వివాదానికి సంబంధించి అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

27 ఏళ్ల తర్వాత ఒక్కటైన స్నేహబంధాలు

- గురువులకు ఘన సత్కారం మధుర జ్ఞాపకాలతో పూర్వ విద్యార్థుల సందడి
- గుర్రంపోడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1998–99 పదో తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ప్రజా వాయిస్ : గుర్రంపోడు మండలం,నల్గొండ జిల్లా, గుర్రంపోడు మండలంలో 27 ఏళ్ల విరామం ఎన్నో మధుర జ్ఞాపకాలు చెరిగిపోని స్నేహబంధాలు గురువుల పట్ల అదే గౌరవం గుర్రంపోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998–99 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయంగా కలుసుకుని సమ్మేళనం నిర్వహించారు. ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాఠశాల రోజుల్లోని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. గురువులు, శిష్యుల మధ్య ఆత్మీయ అనుబంధం ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నవ్వులు, పలకరింపులు, పాత జ్ఞాపకాలతో కార్యక్రమం ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది. 27 ఏళ్ల తర్వాత జరిగిన ఈ అపూర్వ కలయిక పూర్వ విద్యార్థుల్లో ఆనందాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్ కుమార్ రావు, ముషం యాదగిరి, సత్యనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, చింత రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ముశం సుప్రీత, మల్లికార్జున్‌తో పాటు పూర్వ విద్యార్థులు నల్ల రమేష్, మహేందర్, నరసింహ, ఏజాస్, యాదయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా 'ఆట్యా పాట్యా' క్రీడలు

- కోరుట్ల మినీ స్టేడియంలో రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం
- తెలంగాణలోని 19 జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు
- దుర్గాదాస్ బృందం ఒగ్గుకథ ప్రదర్శన ఆకట్టుకునేలా
- క్రీడాకారులకు నిరంతర ప్రోత్సాహమందిస్తామన్న ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు

ప్రజా వాయిస్, కోరుట్ల:జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని స్థానిక మినీ స్టేడియంలో రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల, మహిళల 'ఆట్యా పాట్యా' క్రీడా పోటీలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ 19 జిల్లాల నుంచి భారీ సంఖ్యలో క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా దుర్గాదాస్ ఒగ్గుకథ బృందం ఇచ్చిన అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శన వీక్షకులను, క్రీడాకారులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామీణ క్రీడలకు ప్రాచుర్యం కల్పిస్తూ రాష్ట్రస్థాయి పోటీలను కోరుట్లలో నిర్వహించడం పట్ల క్రీడాకారులు, పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ఆట్యా పాట్యా సంఘం కార్యదర్శి ముఖేష్, జగిత్యాల జిల్లా ఆట్యా పాట్యా సంఘం అధ్యక్షుడు డాక్టర్ వాసం నవీన్ కుమార్, కార్యదర్శి కొక్కుల రాజేష్, మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ పాల్గొని మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల స్పోర్ట్స్ క్లబ్ గౌరవ సలహాదారులు గంగాధర్, లక్ష్మీనారాయణ, ఆల్ రౌండర్ గంగాధర్, గౌరవాధ్యక్షుడు ఎమ్.ఎ. బారి, అధ్యక్షుడు గిన్నెల విద్యాసాగర్, కార్యదర్శి జక్కుల నవీన్, పీఈటీ సంఘం కార్యదర్శి అశోక్, కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ జిల్లాల సంఘాల కార్యదర్శులు, కోరుట్ల పట్టణ పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పంటలకు ట్యాంకర్ నీరే దిక్కు

- ఒక్కో ట్యాంకర్ కు రూ.3 వేలు వెచ్చిస్తున్న రైతులు
- పిడిచేడ్ లో 600 ఎకరాలకు పైగా పంటలకు నీటి కష్టాలు
- రైతులను కష్టాల్లోకి నెట్టిన కాంగ్రెస్ సర్కారు
- సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్
- కేసీఆర్ హయాంలో రైతులకు 24 గంటల కరెంటు, సాగునీరు
- గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇన్ చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి

ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :సాగునీరు అందక, విద్యుత్ కోతలతో వరి పంటలు ఎండిపోతుండటంతో రైతులు అప్పులు చేసి ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాల్సిన దుస్థితి నెలకొందని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం పిడిచేడ్ గ్రామంలో ఎండిపోతున్న వరి పంటలను రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. పిడిచేడ్ గ్రామానికి చెందిన కౌలు రైతులు పసులాది రమేష్, గద్ద మధు, గద్ద నవీన్ ఎకరానికి సుమారు రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టి వరి సాగు చేశారని తెలిపారు. విద్యుత్ కోతలు, సాగునీటి కొరతతో పంటలు ఎండిపోతుండటంతో అప్పులు చేసి ఒక్కో ట్యాంకర్‌కు రూ.3 వేల చొప్పున చెల్లిస్తూ పంటలకు నీరు పారిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం శ్రమించిన రైతులు పంటలను కాపాడుకునేందుకు పడుతున్న కష్టాలు తనను కలచివేశాయని పేర్కొన్నారు. మల్లన్న సాగర్ నుంచి కూడవెల్లి వాగులోకి, కొండపోచమ్మ సాగర్ నుంచి హల్దీ వాగులోకి, అలాగే రామాయంపేట, సంగారెడ్డి, జగదేవ్‌పూర్ కాలువల్లోకి వెంటనే సాగునీరు విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

600 ఎకరాలకు పైగా పంటలకు ముప్పు

పిడిచేడ్ గ్రామంలోనే దాదాపు 600 ఎకరాలకు పైగా పంటలు సాగునీరు, విద్యుత్ అందక ఎండిపోయే పరిస్థితి నెలకొందని ప్రతాప్ రెడ్డి తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్ కాలువ ద్వారా కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేసి రైతులకు సాగునీరు అందించేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం మల్లన్న సాగర్‌లో నీరు ఉన్నప్పటికీ కూడవెల్లి వాగులోకి సాగునీరు విడుదల చేయకపోవడంతో గజ్వేల్ నియోజకవర్గంలోని సుమారు 20 గ్రామాలతో పాటు దుబ్బాక నియోజకవర్గం, మిడ్ మానేరు పరిధిలోని కాలువల వెంట సాగు చేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని అన్నారు.

విద్యుత్ సరఫరాలో ప్రభుత్వ వైఫల్యం

రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని, కాలువల్లో సాగునీరు విడుదల చేయాలని సబ్‌స్టేషన్ల ఎదుట, రహదారులపై రైతులు పలుమార్లు నిరసనలు తెలిపినా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు 24 గంటల విద్యుత్ అందించిందని, ప్రస్తుతం రైతులకు తగినంత విద్యుత్ ఎందుకు సరఫరా చేయడం లేదని ప్రశ్నించారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరాను సమర్థంగా నిర్వహించి రైతులకు అవసరమైన సమయంలో విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

కేసీఆర్ హయాంలో రైతులకు భరోసా

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల విద్యుత్‌తో పాటు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నారని ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టులు, కాలువల ద్వారా సాగునీరు అందించడంతో రైతులు పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం ఉండేదని అన్నారు. ప్రస్తుతం విద్యుత్ కోతలు, సాగునీటి కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.

ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై నిర్లక్ష్యం

ఎల్‌నినో ప్రభావం ఉంటుందని శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినప్పటికీ వర్షపు నీటిని సమర్థంగా నిల్వ చేసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రతాప్ రెడ్డి విమర్శించారు. గోదావరి నుంచి లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి వెళ్లిపోయిందని ఆరోపించారు. కాళేశ్వరం, కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ వంటి ప్రాజెక్టుల్లో తగినంత నీటి నిల్వలు ఉంటే ప్రస్తుత పరిస్థితి ఎదురయ్యేది కాదని అన్నారు. ఇది ఎల్‌నినో ప్రభావంతో వచ్చిన కరువు మాత్రమే కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా రైతుల కష్టాలను పెంచాయని విమర్శించారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రతాప్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. మరో వారం రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగితే కాంగ్రెస్ నాయకులకు రైతుల నుంచి తీవ్ర నిరసన ఎదురవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ జెడ్పీటీసీ పంగా మల్లేశం, పిడిచేడ్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

నాటి ఉద్యమ స్ఫూర్తికి దశాబ్ది వేళ అరుదైన సత్కారం..

మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్వీ అధ్యక్షులు నలపరాజు రమేష్‌కు ఘన సన్మానం

ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థి దశ నుంచే అంకితభావంతో పనిచేసిన బీఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ ను యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఘనంగా సన్మానించారు. నాడు తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న కాలంలో నిజాం కళాశాలలో విద్యనభ్యసిస్తూ ఉద్యమం పట్ల ఆకర్షితులైన రమేష్.. అటు నిజాం కాలేజ్, ఉస్మానియా యూనివర్సిటీల్లోనే కాకుండా ఇటు మునుగోడు నియోజకవర్గంలోనూ విద్యార్థులను ఏకం చేస్తూ చైతన్యవంతం చేశారు.ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా సాగిన ఆ పోరాటంలో ఎన్నో లాఠీ దెబ్బలను, నిర్బంధాలను, పోలీసు కేసులను లెక్కచేయకుండా ముందుండి నడిచారు. ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని రాష్ట్ర ఏర్పాటులో కీలక భాగస్వామ్యమైన ఆయన సేవలను ఈ వేదికపై పార్టీ శ్రేణులు ప్రత్యేకంగా అభినందించాయి.ఉద్యమ కష్టాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ కోసం పరితపించిన అసలు సిసలైన యోధులను ఈ విధంగా గౌరవించడం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ ప్రముఖులు, ఉద్యమకారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

బాల త్రిపుర సుందరి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

ప్రజావాయిస్ వేములపల్లి:

నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలిరోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద పండితులు సూర్యకుమార్ శర్మ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.నవరాత్రి ఉత్సవాల ప్రారంభంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బాల త్రిపుర సుందరి దేవిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు.దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి పూజించడం సంప్రదాయంగా వస్తోంది. ఇందులో భాగంగా తొలిరోజు బాల త్రిపుర సుందరి రూపంలో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కావడంతో భక్తుల్లో ఉత్సాహం నెలకొంది. రానున్న రోజుల్లోనూ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు

పాపన్నపేట లో దేవి నవరాత్రులను పురస్కరించుకొని అమ్మవారిని ఊరేగింపు....

ప్రజా వాయిస్, పాపన్నపేట.

పాపన్నపేట మండల పరిధిలోని పాపన్నపేటలో దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం నాడు యువసేన యూత్ ఆధ్వర్యంలోఅమ్మవారిని ఆనవాయితీ ప్రకారం గ్రామ పరిసరాలు చుట్టూ డప్పు చప్పుల మధ్య, చీర సారె తో అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అమ్మవారిని తిలకించేందుకు గ్రామస్తులు భారీ ఎత్తున రావడం జరిగింది. అమ్మవారు మొదటి రోజు కావడంతో బాలా త్రిపుర సుందరి దేవి, శైలి పుత్రి రూపంలో దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువసేన యూత్ అధ్యక్షులు, సుంకరికిరణ్, పోల్కంపేట రవి, లక్ష్మణ్, మరియు యూత్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

మధుర గీతాలతో అలరించిన 'స్వరరాగ సుధా'

నవ్య కళానికేతన్ ఆధ్వర్యంలో ఘనంగా సంగీత కార్యక్రమం

కళాకారులకు ఘన సన్మానం..

కళాపోషకులకు అభినందనలు

ప్రజా వాయిస్,మిర్యాలగూడ:

నవ్య కళానికేతన్ మిర్యాలగూడ వారి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీనివాస కల్చరల్ ఏసీ మినీ స్టూడియోలో నిర్వహించిన 'స్వరరాగ సుధా' సంగీత కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది. గాయనీ గాయకులు ఆలపించిన పాత మధుర గీతాలు సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేశాయి. ఆనాటి ప్రముఖ గాయనీ గాయకులను స్ఫూర్తిగా తీసుకుని కళాకారులు తమ గాన ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా కళాకారుల ప్రోత్సాహానికి విశేష కృషి చేస్తున్న న్యాయవాదులు పేదబోయిన శ్రీనివాస్ యాదవ్, మట్టపల్లి రామచంద్రయ్య, అలుగుబెల్లి భూపతిరెడ్డిలను ఘనంగా సన్మానించారు. మిర్యాలగూడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ప్రముఖ న్యాయవాదుల చేతుల మీదుగా గాయనీ గాయకులకు శాలువాలు, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా పేదబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, నవ్య కళానికేతన్ ఆధ్వర్యంలో మరిన్ని సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. కళామతల్లి సేవలో సంస్థ చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయవాది మట్టపల్లి రామచంద్రయ్య మాట్లాడుతూ, కళాకారులను ప్రోత్సహిస్తూ సంగీత రంగానికి సేవలందిస్తున్న నవ్య కళానికేతన్ నిర్వాహకులను అభినందించారు.జన్మదిన వేడుకలు జరుపుకున్న నేతి సత్యనారాయణ మాట్లాడుతూ, నవ్య కళానికేతన్ అధ్యక్షుడు తడకమల్ల రామా రంగారావు తనకు గురుతుల్యులని పేర్కొన్నారు. కళాకారులను ప్రోత్సహిస్తూ సంగీత, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి వారు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.నవ్య కళానికేతన్ అధ్యక్షుడు తడకమల్ల రామా రంగారావు మాట్లాడుతూ, కార్యక్రమం

విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతున్న కర్నాటి రమేష్, కర్నాటి లక్ష్మీనారాయణ, గౌరవ శ్రీనివాస్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మిర్యాలగూడలోని ప్రతిభావంతులైన గాయనీ గాయకులను గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహం అందించడం ద్వారా కళామతల్లి ముద్దుబిడ్డలుగా తీర్చిదిద్దడమే సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనకు ప్రజలందరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.కార్యక్రమంలో నవ్య కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమల్ల రామా రంగారావు, కందుకూరి సుదర్శన్, దాసరాజు రమణ కుమార్, హెచ్చు రవి, కంబాల శ్రీనివాస్, గాయనీమణులు శ్రీరాణి, రజిని, హైదరాబాద్‌కు చెందిన హరిచందన, ముకుందాపురానికి చెందిన మౌనిక, కళాసేవకులు, కళాపోషకులు, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది ధూపాటి మట్టయ్య, మిర్యాలగూడ బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రాయారపు భాస్కర్ నాయుడు, డి. రాజశేఖర్ నాయక్, బంటు మోహన్, శీలం వీరేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.కళాకారులను ప్రోత్సహిస్తూ సంగీత, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పిన 'స్వరరాగ సుధా' కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షుడికి పదవీ ఊస్ట్..

- అత్యవసర సమావేశంతో వేడెక్కిన పరిణామాలు
- మెజార్టీ సభ్యుల మద్దతుతో అధ్యక్షుడి తొలగింపు?
- 45 ఏళ్ల చరిత్ర కలిగిన క్లబ్‌లో కీలక పరిణామం
- వరుస కథనాల నేపథ్యంలో కదలికలు
- తొలగింపుపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది
- అధ్యక్షుడి సభ్యత్వంపైనా చర్యలు ఉంటాయా?
- పరిణామాలపై ప్రధాన పత్రిక యాజమాన్యం అసంతృప్తిగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం

ప్రజా వాయిస్ ప్రత్యేక కథనం

నాలుగున్నర దశాబ్దాల చరిత్ర కలిగిన ఉత్తర తెలంగాణలోని ఓ ప్రెస్ క్లబ్‌లో అంతర్గత పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. అధ్యక్షుడి వ్యవహారశైలిపై కొంతకాలంగా వ్యక్తమవుతున్న అసంతృప్తి, వివిధ పత్రికల్లో వెలువడిన వరుస కథనాల నేపథ్యంలో శనివారం అత్యవసర కార్యవర్గ సమావేశం జరిగినట్లు సమాచారం. ఈ భేటీలో అధ్యక్షుడిని పదవి నుంచి తొలగించాలనే ప్రతిపాదనకు మెజార్టీ సభ్యులు మద్దతు తెలిపినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ పరిణామాలపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. క్లబ్ నిర్వహణ, అధ్యక్షుడి వ్యవహారశైలి, ఆర్థిక లావాదేవీలపై వస్తున్న ఆరోపణలు కొంతకాలంగా సభ్యుల మధ్య చర్చకు దారితీసినట్లు తెలుస్తోంది. ఈ అంశాలపై కొందరు సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు సమాచారం.

ప్రజా వాయిస్ ప్రత్యేక కథనం



నెలకొన్న అంతర్గత విభేదాలపై మరోసారి చర్చకు దారితీసింది. అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలన్న ప్రతిపాదనకు మెజార్టీ కార్యవర్గ సభ్యులు మద్దతు తెలిపినట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ, సమావేశంలో తీసుకున్న నిర్ణయం ఏమిటి? అధికారిక తీర్మానం ఆమోదించారా? క్లబ్ రాజ్యాంగంలోని నిబంధనలను అనుసరించారా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. వివాదం నేపథ్యంలో పోలీసులకు ఫిర్యాదులు, బెదిరింపుల ఆరోపణలు, సభ్యుల మద్దతు కూడగట్టేందుకు విందులు, డబ్బుల పంపిణీ జరిగిందన్న ప్రచారం కూడా తెరపైకి వచ్చినట్లు సమాచారం. అయితే ఈ ఆరోపణలను నిర్ధారించే స్వతంత్ర ఆధారాలు అందుబాటులో లేవు. సంబంధిత వ్యక్తుల స్పందన, అధికారిక వివరాలు వెలువడితేనే వాస్తవాలు స్పష్టమవుతాయి. అధ్యక్ష పదవి నుంచి తొలగింపుతో పాటు సభ్యత్వంపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందన్న ప్రచారం సాగుతోంది. అయితే పదవి నుంచి తొలగింపు, సభ్యత్వ రద్దు రెండూ వేర్వేరు అంశాలు. క్లబ్ నిబంధనలు, అధికారిక తీర్మానం ఆధారంగానే తదుపరి చర్యలపై స్పష్టత రానుంది. దాదాపు 45 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రెస్ క్లబ్‌లో తాజా పరిణామాలు సంస్థ అంతర్గత వ్యవహారాలపై చర్చకు దారితీశాయి. వ్యక్తుల మధ్య విభేదాలకే పరిమితం కాకుండా, క్లబ్‌లో పారదర్శకత, ఆర్థిక వ్యవహారాల స్పష్టత, సభ్యుల మధ్య సమన్వయం వంటి అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అధ్యక్షుడి తొలగింపుపై ప్రచారం సాగుతున్న వేళ అధికారిక తీర్మానం ఎప్పుడు వెలువడుతుంది? సభ్యత్వంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? క్లబ్ తదుపరి కార్యాచరణ ఎలా ఉండబోతోంది? అన్న అంశాలపై ఉత్కంఠ నెలకొంది. సంబంధిత కార్యవర్గం అధికారిక ప్రకటనతో పాటు అధ్యక్షుడి స్పందన వెలువడితేనే ఈ వ్యవహారంపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

భక్తిశ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రి వేడుకలు

కొడకండ్ల మండల కేంద్రంలో ఘనంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు

సర్పంచ్ దూలం మమత, సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు

ప్రజా వాయిస్/కొడకండ్ల

జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ స్వామి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళహారతులతో పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొలి మూడు రోజుల పాటు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు నియమనిష్ఠలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.కొడకండ్ల మండల సర్పంచ్ దూలం మమత, సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు భక్తిప్రపత్తులతో కొనసాగాయి. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. గ్రామంలో సుఖశాంతులు, ఐకమత్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.దీక్షా మాలలు ధరించిన

భక్తులు సైతం ఈ వేడుకల్లో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు మండల కేంద్రంలో భక్తి భావాన్ని పెంపొందించడం తో పాటు ఆధ్యాత్మిక చైతన్యాన్ని చాటుతున్నాయి. పూజా కార్యక్రమాలతో కొడకండ్ల లో పండుగ వాతావరణం నెలకొంది.

కాంగ్రెస్‌పై అసంతృప్తి - బీఆర్ఎస్‌లోకి యువత..!

కార్తీక్ రెడ్డి సమక్షంలో కాటేదాన్‌లో వివిధ పార్టీల కార్యకర్తల చేరికలు

పేదల భూముల కోసం పోరాడుతా

ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం

బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

ప్రజావాయిస్//రాజేంద్రనగర్:

కాటేదాన్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీలోకి వివిధ పార్టీల యువకులు,కార్యకర్తలు చేరారు.బాబుల్ రెడ్డి నగర్, మోహన్ రెడ్డి నగర్,శ్రీరామ్ నగర్ బస్తీలకు చెందిన పలువురు నాయకులు ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

హామీలపై కాంగ్రెస్‌ను నిలదీస్తాం

ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.హామీల అమలులో జరుగుతున్న జాప్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో తమ పార్టీ ప్రశ్నిస్తోందన్నారు.ప్రజా సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ తరఫున ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

పేదల భూములకు అన్యాయం జరగనివ్వం

భూసేకరణ పేరుతో పేదలు తమ భూములను కోల్పోయే పరిస్థితులు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కార్తీక్ రెడ్డి అన్నారు. భూములపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల సమస్యలను పరిష్కరించాలని, బాధితులకు న్యాయం చేయాలని కోరారు.ప్రజల హక్కులకు భంగం కలిగితే వారి తరఫున పోరాడుతామని తెలిపారు.

కార్తీక్ రెడ్డి పోరాటాలే ఆకర్షించాయి

బీఆర్ఎస్‌లో చేరిన యువత మాట్లాడుతూ.. కాంగ్రెస్ హామీల అమలుపై కార్తీక్ రెడ్డి ప్రశ్నిస్తున్న తీరు, భూసేకరణ సమస్యలపై బాధితులకు అండగా నిలుస్తున్న విధానం తమను ఆకర్షించాయని చెప్పారు. అందుకే బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.మైలార్‌దేవ్‌పల్లి,కాటేధాన్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా డాక్టర్ పవిత్ర వాణికి అవకాశం కల్పించాలి

సీఎం రేవంత్‌రెడ్డి చొరవ చూపాలి:కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్

సిరిసిల్ల సభలో పద్మశాలీలకు ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తామని ప్రకటించడంపై హర్షం

ప్రజా వాయిస్ / పాలకుర్తి:
తెలంగాణ జాతిపిత, సామాజిక న్యాయ ఉద్యమ సారథి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఏకైక కుమార్తె డాక్టర్ పవిత్ర వాణికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవాలని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్ కోరారు. ఇటీవల సిరిసిల్లలో జరిగిన బహిరంగ సభలో పద్మశాలి సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తామని సీఎం ప్రకటించడంపై పద్మశాలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పాలకుర్తి మండల కేంద్రంలో గురువారం పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మేడారపు సుధాకర్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, పోపా జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ కుటుంబానికి ఎమ్మెల్సీ పదవి కల్పించడం ద్వారా బీసీ వర్గాలతో పాటు పద్మశాలి సామాజిక వర్గానికి తగిన గుర్తింపు లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. బాపూజీ జీవితాంతం పద్మశాలి సమాజ అభివృద్ధి, చేనేత పరిశ్రమ పురోభివృద్ధి, సహకార ఉద్యమ నిర్మాణం కోసం విశేష కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలు నేటికీ బడుగు, బలహీన వర్గాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, బీసీ వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ కుటుంబానికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. డాక్టర్ పవిత్ర వాణిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేట్ చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఈ సమావేశంలో విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ గౌరవ సలహాదారు, మాజీ ఉపసర్పంచ్ కాటబత్తిని రమేష్, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ గౌరవ అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్ (బన్నీ), ఉపాధ్యక్షుడు ఈగ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు చిలుకమారి శ్రీధర్, చిలుకమారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రామప్ప ఆలయానికి పూర్వ వైభవం తీసుకొచ్చేలా కృషి

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం అభినందనీయం

ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ సేవలు ప్రశంసనీయం

బాదం ప్రవీణ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

ప్రజా వాయిస్ ములుగు జిల్లా: వెంకటాపూర్ మండలం:/
యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడమైన పాలంపేట రామప్ప దేవాలయానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్న ఆలయ కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ సేవలు అభినందనీయమని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ సంఘం అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కొనియాడారు. ఆదివారం రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్న బాదం ప్రవీణ్, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ.....వందల ఏళ్ల చరిత్ర కలిగిన రామప్ప ఆలయంలో ప్రధాన సోమసూత్ర ద్వారానికి సంబంధించిన సమస్యను భారత పురావస్తు శాఖతో సమన్వయం చేసుకుని ఐదు నెలల్లో పరిష్కరించడం విశేషమన్నారు. దాతల సహకారంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చేపడుతున్న అభివృద్ధి పనులు అభినందనీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిబద్ధత, పనుల పట్ల అంకితభావం, సమస్యల పరిష్కారంలో చొరవ ఇమ్మడి భాస్కర్ ప్రత్యేకతలని అన్నారు. ఇదే స్ఫూర్తితో రామప్ప ఆలయ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి, ఆలయానికి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారతీయ రెడ్‌క్రాస్ సంఘం ఉపాధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమురవెల్లి రమేష్, రెడ్‌క్రాస్ కోశాధికారి శిరుప సతీష్, రైస్ మిల్లర్స్ సంఘం కోశాధికారి ఎలగందుల మోహన్, ఉపాధ్యక్షుడు అక్కల రఘు ఉత్తమ్, ములుగు ఆవోపా అధ్యక్షుడు కొండ్లె కృష్ణమూర్తి, వ్యాపారవేత్తలు అక్కినపల్లి ప్రభాకర్, ఇమ్మడి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

దక్షిణాఫ్రికా పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న మంత్రి సీతక్క

శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్.

భారీగా తరలివచ్చిన ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

ప్రజా వాయిస్ హైదరాబాద్:/
దక్షిణాఫ్రికా పర్యటన ముగించుకుని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదివారం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంత్రి సీతక్క రాక సందర్భంగా ములుగు జిల్లా, పట్టణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు విమానాశ్రయానికి తరలివచ్చారు. పుష్పగుచ్ఛాలు అందజేస్తూ, శాలువాలతో సత్కరిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యకర్తల నినాదాలతో విమానాశ్రయ పరిసరాలు సందడిగా మారాయి. ఈ సందర్భంగా బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలిపారు. దక్షిణాఫ్రికా పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన తమ నాయకురాలికి స్వాగతం పలకడం ఆనందంగా ఉందని పార్టీ శ్రేణులు ఉత్సాహం వ్యక్తం చేశాయి. ములుగు ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి స్వాగత కార్యక్రమంలో పాల్గొనడంతో శంషాబాద్ విమానాశ్రయం వద్ద సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ములుగు పట్టణ అధ్యక్షుడు లావుడ్య రమేష్, ములుగు మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి బోడ రఘు, ఇమ్మడి రమేష్, గండె రాజు, హాజీ పాషా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు షర్ఫుద్దీన్, మైనార్టీ విభాగం మాజీ మండల అధ్యక్షుడు సయ్యద్ షకీల్ అహ్మద్, కాంగ్రెస్ పట్టణ అధికార ప్రతినిధి కోగిల రాంబాబు, కార్మిక విభాగం ములుగు మండల అధ్యక్షుడు గూడెల్లి ఓదెలు, కాంగ్రెస్ నాయకులు నల్లెల్ల కృష్ణమూర్తి, గుంటోజు నిరంజన్ చారి, మైనార్టీ నాయకుడు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ నామమే మంత్రం..పారాయణమే పుణ్యం..!

కట్టమైసమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

బాలా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

లలితా సహస్రనామ పారాయణం నిర్వహించిన మహిళలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కోరని శ్యామ్ దంపతులు

మంగళ హారతి ఇస్తున్న చిత్రం

ప్రజావాయిస్//రాజేంద్రనగర్:
జీహెచ్‌ఎంసీ బుద్వేల్ సర్కిల్ పరిధిలోని టీచర్స్ కాలనీలో ఉన్న శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో ఆదివారం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలిరోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు తాళ్లపాక సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కోరని శ్యామ్ దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు మహిళలు సామూహికంగా లలితా సహస్రనామ పారాయణం నిర్వహించి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని స్మరించారు. పారాయణంతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పూజల అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ..ప్రతి ఏటా భక్తుల సహకారంతో సంప్రదాయబద్ధంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

పూజలో పాల్గొన్న కోరని శ్యామ్ దంపతులు,భక్తులు

ఆరోగ్యం అంటే ఫిజికల్ పిట్నెస్ కాదు మానసిక ఆరోగ్యంముఖ్యం

ప్రముఖ వైరల్ డాక్టర్ విక్రాంత్ సింగ్ రాథోడ్

రామచంద్రాపురం లో మహిళల్లో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం

పటాన్ చెరువు ప్రజావాయిస్
నేటి జీవన శైలి లో ఆరోగ్యం అంటే కేవలం ఫిజికల్ పిట్నెస్ ఒక్కటే కాదు మానసిక ఆరోగ్యంముఖ్యం అని ప్రముఖ వైరల్ డాక్టర్ న్యూరాల్జిస్ట్ విక్రాంత్ సింగ్ రాథోడ్ అన్నారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం బాలాజీ గార్డెన్ లో ఆదివారం సువర్ణ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ అధినేత శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో మహిళల్లో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ విక్రాంత్ స్థానికులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలు పలు రకాల అనుమానాలను డాక్టర్ కి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనిషి మితంగా తింటూ వర్క్ ఔట్ లు చేయాలని చిన్న పిల్లలు విషయంలో ప్రస్తుతం ఆహారపు అలవాట్లు బిస్కెట్లు, షుగర్ తో కూడిన ఆహారం అందించడంతో ప్రమాదంలో నెట్టేస్తున్నామని అన్నారు. పెద్దలు ప్రతి రోజు వర్క్ ఔట్ లు చేస్తూ మితంగా ప్రోటీన్ ఫుడ్ తినాలని కోరారు. అనంతరం స్థానికుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. అనంతరం ఫౌండర్ చైర్మెన్ శ్రీనివాస్ గుప్తా వారి మదర్ పేరు మీద స్థాపించిన సువర్ణ గుప్తా చారిటబుల్ సంస్థ లోగో ఆవిష్కరించి వారు చేస్తున్న సేవలను అభినందించారు. భవిష్యత్ లో ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరుతూ ట్రస్ట్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వివిధ కాలనీల నుండి వచ్చిన ప్రజలు భారీగా పాల్గొన్నారు

మూసీ సుందరీకరణకు ఓకే అదనపు భూసేకరణకు నో..!

బఫర్ జోన్ వరకే భూముల సేకరణ చేపట్టాలి

మంత్రి శ్రీధర్‌బాబును కలిసి కోరిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బండ్లగూడ దర్గా ఖలీజ్ ఖాన్ వాసులు

ప్రజావాయిస్//రాజేంద్రనగర్:
మూసీ సుందరీకరణ పేరుతో బఫర్ జోన్ పరిధి దాటి భూములు సేకరించవద్దని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్,బండ్లగూడ జాగీర్ దర్గా ఖలీజ్ ఖాన్ కాలనీ నివాసితులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆదివారం ఉదయం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆయన అధికారిక నివాసంలో కలిసి తమ అభ్యంతరాలను వివరించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని,అయితే బఫర్ జోన్ దాటి 500 మీటర్ల వరకు భూములు సేకరించే ప్రతిపాదనను విరమించుకోవాలని నివాసితులు కోరారు. భూసేకరణను బఫర్ జోన్ పరిధికే పరిమితం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదనపు భూములను ఇతర అభివృద్ధి పనులు, హోటళ్ల నిర్మాణాల కోసం సేకరించాలనే ఆలోచనను పునఃపరిశీలించాలని కోరారు. స్థానికుల భూములు కోల్పోకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంత్రిని కోరారు. కీలక నిర్ణయాలు తీసుకునే ముందు స్థానిక ఎమ్మెల్యేలు,సంబంధిత మంత్రుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

పోలీసు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

- బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య

ప్రజావాయిస్/వికారాబాద్:
కొడంగల్ లో శాంతియుతంగా ఆశా కార్యకర్తల జిల్లా మహాసభ జరుపుకుంటామంటే ప్రభుత్వానికి ఎందుకు భయమని బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు టైగర్ కృష్ణయ్య ప్రశ్నించారు. మహాసభకు ఒక రోజు ముందు నుండే నాయకులను అర్ధరాత్రి ఇళ్లలోకి చొరబడి బలవంతంగా అరెస్టు చేసి వివిధ పోలీసు స్థావరాలకు తరలించడమేంటని నిలదీశారు. ఆశా కార్యకర్తలకు నెలకు 18 వేల రూపాయల వేతనం, ఉద్యోగ భద్రత కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వివిధ పోలీసు స్థావరాల్లో అరెస్టు చేసిన ఆశా కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. వికారాబాద్ లో అరెస్టయిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అనిత, స్వరూప, రజిత ఉన్నారు.

బజార్‌హత్నూర్ ఆశ్రమ పాఠశాలలో అభివృద్ధి పనులకు భూమిపూజ

రూ. 20 లక్షల ఐటీడీఏ నిధులతో మరుగుదొడ్ల నిర్మాణం

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో పనుల శ్రీకారం

భూమిపూజ నిర్వహించిన స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్

ప్రజా వాయిస్. బజార్ హత్నూర్./ బోథ్

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజక వర్గంలో నీ బజార్‌హత్నూర్ మండల కేంద్రంలోని స్థానిక ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐటీడీఏ నిధులు రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన మరుగుదొడ్ల నిర్మాణ పనులకు ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు.?బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ సహకారంతో ఈ నిధులు మంజూరయ్యాయని స్థానిక నాయకులు తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం ద్వారా విద్యార్థులకు, ముఖ్యంగా బాలికలకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ పర్చ సాయన్న, ఉప సర్పంచ్ కొంగర్ల రాజన్నలు ముఖ్య అతిథులుగా హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రముఖులు డుబ్బుల చంద్రశేఖర్, చట్ల వినిల్, కీర్తి సుధామ్, పడిపల్లి గంగయ్య, కవిందర్, సంతోష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

తోట్ల ఎల్లమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

తొలిరోజు ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నప్రసాద వితరణ

ప్రజావాయిస్/వికారాబాద్:

దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వికారాబాద్ పట్టణంలోని ఎన్నేపల్లి తోట్ల ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆదివారం తొమ్మిది రోజుల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త జగ్గారి రత్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్నేపల్లితో పాటు వికారాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఇట్టి ఉత్సవాలకు అందరూ ఆహ్వానితులేనని, ఉత్సవాల్లో పాల్గొని దేవి కృపకు పాత్రులు కావాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో షాబాద్‌లో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

ప్రత్యేక పూజలు అన్నదానం కార్యక్రమం

(ప్రజా వాయిస్ షాబాద్)

దేవీ నవరాత్రుల సందర్భంగా షాబాద్ మండల కేంద్రంలో దుర్గామాత ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కొలువుదీరిన అమ్మవారికి తొలిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ.. దేవీ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రుల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

సిండికేట్ గా మారిన పత్తి వ్యాపారులు....

- పత్తి రైతులను నిలువునా దోచుకుంటున్నా వైన్యం

- ధర ప్రకటించకుండానే ప్రారంభోత్సవం

ప్రజా వాయిస్ సంగారెడ్డి :

ఒకవైపు పత్తి రైతులపై ప్రకృతి కన్నెర్ర చేసింది... దీన్ని ఆసరా చేసుకొని పత్తి వ్యాపారులు సిండికేట్ గా మారి ఒకే ధరకు పత్తిని ప్రైవేట్ గా కొనాలని రాష్ట్రంగా సమావేశం పెట్టుకొని నిర్ణయించుకున్నారు. అందుకు అనుగుణంగానే బుధవారం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రైవేటు వ్యక్తులు ప్రారంభించారు. క్వింటాల్ కు మద్దతు ధర 9100 రూపాయల నుంచి 9,120 వరకు కొనుగోలు చేశారు. కానీ ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం గత మూడు మాసాల క్రితమే ఎం ఎస్ పి మద్దతు ధర 8560 రూపాయలు గ్రేడ్ వన్ ఉంటుందని ప్రకటించారు. దీన్ని బట్టి ప్రైవేట్ లోనే అత్యధికంగా 9100 కు క్వింటాల్ కొనుగోలు చేస్తే రైతులకు లాభం చేకూర్చడంతో పాటు వ్యాపారులు కూడా ఏ మేరకు లాభాలు కలుగుతాయో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం

నిర్ణయించిన ఎం ఎస్ పి (మార్కెటింగ్ మినిమం ధర) కంటే అధిక రేటుకు కొనుగోలు చేయడం చూస్తే రైతులను సిండికేట్ వ్యాపారులు నిట్టనిలున దోచుకుంటున్నారని స్పష్టంగా అర్థమవుతుంది. ఎందుకంటే ప్రభుత్వపరంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకముందే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అంటే అదనంగా వెయ్యి రూపాయలు చెల్లించి కొనుగోలు చేస్తున్నారంటే వ్యాపారులకు ఏ మేరకు లాభాలు ఉంటున్నాయో అర్థం చేసుకోవచ్చు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా వట్టిపల్లి, రాయికోడ్, రేగోడు, నారాయణఖేడ్, మునుపల్లి, అల్లాదుర్గం మండలాల్లో అత్యధికంగా పత్తిపాట సాగు చేస్తుంటారు. దీంతో రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సకాలంలో వర్షం కురియని కారణంగా పంట దిగుబడి 50 శాతం తగ్గింది. దీన్ని అధునిక భావించిన సిండికేట్ పత్తి వ్యాపారులు సిసిఎస్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక ముందే ప్రైవేట్ గా కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నారు. అందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే పత్తి తీయడం మొదలుపెట్టి వారం రోజులు అయింది. రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొని ప్రైవేట్ పత్తి మిల్లు యాజమాన్యాలు కొనుగోలను ప్రారంభించారు. ఏది ఏమైనా రైతులను దోచుకునేందుకే పత్తి వ్యాపారులు వ్యాపారాన్ని ప్రారంభించినట్లు స్పష్టంగా అర్థం అవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే సిసిఎస్ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ

37వ వార్డులో యూజీడీ డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

అభివృద్ధిలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయాలి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.50 కోట్లలో రూ.22 కోట్ల పనులే పూర్తి..

మిగతా నిధులను రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజా వాయిస్ సంగారెడ్డి :

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, పట్టణంలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని 37వ వార్డులో కౌన్సిలర్ జలేందర్ ఆధ్వర్యంలో చేపట్టనున్న యూజీడీ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) పనులను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా

ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి విషయంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వార్డుల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు మొదటి ప్రాధాన్యతనిస్తూ వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సంగారెడ్డి పట్టణ అభివృద్ధి కోసం రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. అయితే, ఆ నిధుల్లో కేవలం రూ.22 కోట్ల విలువైన పనులు మాత్రమే జరిగాయని, మిగిలిన నిధులను ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. సంగారెడ్డి పట్టణ అభివృద్ధి కోసం గతంలో మంజూరైన మిగిలిన నిధులను తిరిగి మంజూరు చేసి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పట్టణ ప్రజలకు అవసరమైన డ్రైనేజీ, రహదారులు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు.

కెసిఆర్ తెలంగాణకు దిక్సూచి

జనగామ జిల్లా ఏర్పాటులో కేసీఆర్ దే కీలక పాత్ర!

ఉద్యమాలు.. పోరాటాల ఫలితమే జనగామ జిల్లా

రూ. 20 కోట్లతో మాతా శిశు ఆసుపత్రి నిర్మాణం

ప్రస్తుత ప్రభుత్వం ప్రజారోగ్యంపై దృష్టి సారించాలి.

దశాబ్ది ఉత్సవాల్లో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన

మాజీ మంత్రులు తాటికొండ రాజయ్య, ఎర్రబెల్లి..

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

ప్రజా వాయిస్/జనగామ, జిల్లా బ్యూరో అక్టోబర్ 11

జనగామ జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని చంపక్ హిల్స్ ప్రాంతంలో ఉన్న మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, జనగామ జిల్లాను ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యమాలు.. పోరాటాల ఫలితమే జనగామ జిల్లా ఏర్పాటు

జనగామ ప్రత్యేక జిల్లా కోసం ప్రజలు అనేక ఉద్యమాలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారని బీఆర్ఎస్ నాయకులు గుర్తుచేశారు. జిల్లా ఏర్పాటు విషయంలో అప్పట్లో ఎన్నో అడ్డంకులు ఎదురైనా, కేసీఆర్ చొరవ తోనే జనగామ జిల్లా సాకారమైందని పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటు వల్ల పరిపాలన ప్రజలకు చేరువైందని, ప్రాంత అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడ్డాయని అన్నారు.

రూ.20 కోట్లతో మాతా శిశు ఆసుపత్రి నిర్మాణం

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, సుమారు రూ.20 కోట్లతో మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిని నిర్మించినట్లు నాయకులు తెలిపారు. జనగామ కు మెడికల్ కళాశాలను తీసుకురావడం తోపాటు ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని గుర్తుచేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస వసతుల పరిస్థితిపై సమీక్ష జరగాలని వారు డిమాండ్ చేశారు.

దేవాదుల జలాలతో రైతుల సాగుకు ఊతం

ఒకప్పుడు కరువు ప్రాంతంగా పేరొందిన జనగామ ప్రాంతంలో సాగునీటి సదుపాయాలు మెరుగు పడటంతో వ్యవసాయానికి ఊతం లభించిందని బీఆర్ఎస్ నేతలు అన్నారు. దేవాదుల ప్రాజెక్టు నీటితో వరి సాగు విస్తరించిందని, రైతులకు సాగునీటి అవకాశాలు పెరిగాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జనగామ ప్రాంత అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని తెలిపారు.

జిల్లా కేంద్రానికి పలు అభివృద్ధి పనులు చేపట్టారు

జనగామలో కలెక్టరేట్ భవనం, మాతా శిశు ఆసుపత్రి, మెడికల్ కళాశాల, బతుకమ్మ కుంట, మినీ ట్యాంక్ బండ్ వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్లు నాయకులు వివరించారు. వీటితోపాటు పాలకుర్తి లోని వల్మిడిలో రామాలయం, సోమేశ్వర ఆలయం, పోతన ఆడిటోరియం, సోమనాథుని కళాపీఠం, లింగాల ఘణపురం మండలంలోని జీడికల్ ఆలయం, బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు గుట్ట, చిల్పూర్ లోని వెంకటేశ్వరస్వామి ఆలయం వంటి ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు.

ప్రస్తుత ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పై దృష్టి సారించాలి

జనగామ జిల్లా అభివృద్ధి కోసం గతంలో చేపట్టిన కార్యక్రమాలను కొనసాగిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యాసంస్థల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరచాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం, విద్య అందించడమే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత కావాలని పేర్కొన్నారు. జనగామ జిల్లా అభివృద్ధి కోసం గతంలో పోరాడిన ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులతో పాటు జిల్లా, మండల, గ్రామస్థాయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యసాకేతంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

శ్రీ మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారి దర్శనం

శ్రీయాగం,శ్రీ సాకేత రామచంద్రుడికి ప్రత్యేక అభిషేకం

ప్రజావాయిస్//రాజేంద్రనగర్:

దివ్యసాకేత క్షేత్రం,స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 11 నుంచి 20 వరకు నిర్వహించనున్న ఉత్సవాల్లో తొలిరోజు ప్రత్యేక పూజలు,యాగం, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.మొదటి రోజు శ్రీ మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో శ్రీయాగాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. చిత్తా నక్షత్రం సందర్భంగా శ్రీ సాకేత రామచంద్రుడికి ప్రత్యేక అభిషేకం చేశారు. పూజా కార్యక్రమాలతో దివ్యసాకేత క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి దర్శనం,శ్రీయాగం, స్వామివారి అభిషేకంలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ 20 వరకు కొనసాగనున్నాయి.

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలపై ఆందోళన!..

సిబ్బంది కొరత, వైద్య పరీక్షల్లో జాప్యంపై సమగ్ర పరిశీలనకు డిమాండ్

ప్రజా వాయిస్ । హుజూర్‌నగర్ । అక్టోబర్ 11

ప్రాణాలు కాపాడాల్సిన ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలపై ఆందోళనలు వ్యక్తమవుతుండటం కలకలం రేపుతోంది. హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 12 ఏళ్ల బాలిక మృతి ఘటన నేపథ్యంలో స్థానికంగా వైద్య సేవల పరిస్థితిపై ప్రజల్లో చర్చ మొదలైంది. ఆసుపత్రిలో సిబ్బంది కొరత, వైద్య పరీక్షల్లో జాప్యం వంటి సమస్యలపై అధికారులు సమగ్ర పరిశీలన జరిపి, వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుపేదలకు వైద్యం అందడం భారమవుతోందా?

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ ఆసుపత్రులే ప్రధాన వైద్య ఆధారం. అయితే అవసరమైన సమయంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడం, పరీక్షలు ఆలస్యం కావడం వంటి సమస్యలు ఎదురైతే రోగులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది. అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో వైద్యం అందకపోతే పరిణామాలు తీవ్రంగా మారే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సిబ్బందిని నియమించాలి..వైద్య సేవలను మెరుగుపరచాలి

బాలిక మృతి ఘటనకు దారితీసిన పరిస్థితులపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని, వైద్య సేవల్లో ఏమైనా లోపాలు ఉన్నాయా అనే అంశాన్ని పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బందిని నియమించడంతోపాటు వైద్య పరీక్షలు, అత్యవసర చికిత్సలు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మరో కుటుంబానికి ఇలాంటి విషాదం ఎదురుకాకూడదు!

బాలిక మృతి ఘటనపై ఆరోపణలు, అనుమానాలను పక్కనపెట్టకుండా అధికారులు వాస్తవాలను నిర్ధారించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ, లోపాలు గుర్తిస్తే బాధ్యతను నిర్ధారించి తగిన చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ప్రభుత్వ వైద్యం నమ్మకాన్ని కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే. నిరుపేదలకు స్థానికంగానే సకాలంలో, నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠమైన వైద్య వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పెబ్బేరులో వైభవంగా ఈవీ మోటార్స్ షోరూమ్ ప్రారంభం

ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

పెబ్బేరు అక్టోబర్ 11 ప్రజా వాయిస్

పర్యావరణ పరిరక్షణతో పాటు సామాన్యుడికి ఇంధన ఖర్చులు తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఎంతగానో దోహదపడుతుందని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. పెబ్బేరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈవీ మోటార్స్" ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూమ్‌ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా షోరూమ్ నిర్వాహకులు, స్థానిక నాయకులతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలనం చేశారు. అనంతరం షోరూమ్‌లో అందుబాటులో ఉన్న స్మార్ట్ మొబిలిటీ ఎలక్ట్రిక్ స్కూటర్లను పరిశీలించి, వాహన తాళంచెవి (కీ) ని నిర్వాహకులకు అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ,..ప్రస్తుత కాలంలో పెరుగుతున్న

పెట్రోల్ ధరల భారాన్ని తగ్గించుకోవడానికి, అలాగే కాలుష్య రహిత సమాజ స్థాపనకు ఈవీ (జుం) వాహనాలు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఎలక్ట్రిక్ స్కూటర్లను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. పెబ్బేరు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, షోరూమ్ యాజమాన్యానికి వ్యాపార పరంగా మంచి విజయం చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దిలీప్ రెడ్డి, రాములు యాదవ్, ఎద్దుల సాయినాథ్,వడ్డే రమేష్, మధు, మన్యం,సహదేవుడు, గోవిందు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శనకు కోరుట్ల విద్యార్థిని

ఢిల్లీ ప్రగతి మైదాన్‌లోని 'భారత్ మండపం' వేదికగా ప్రదర్శన
ఈ నెల 12 నుంచి 14 వరకు 12వ జాతీయ స్థాయి ఎన్‌ఎల్‌ఈపీసీ వేడుకలు
భూగర్భ జలాల పునర్భరణ' అంశంపై వినూత్న సైన్స్ ప్రాజెక్టు
విద్యార్థిని హిమానీ, గైడ్ టీచర్ నాగరాజును అభినందించిన హెచ్‌ఎం, డిఎస్‌ఓ

ప్రజా వాయిస్, కోరుట్ల:

న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్ 'భారత్ మండపం' వేదికగా ఈ నెల 12 నుంచి 14 వరకు నిర్వహించనున్న 12వ జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ (ఎన్‌ఎల్‌ఈపీసీ-2026)కు కోరుట్ల పట్టణానికి చెందిన విద్యార్థిని ఎంపికైంది. పి.ఎమ్. శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్. హిమానీ, తన గైడ్ టీచర్ చందా నాగరాజుతో కలిసి ఈ జాతీయ ప్రదర్శనలో పాల్గొంటోంది. ఈ ప్రదర్శనలో విద్యార్థిని హిమానీ మేనేజ్ ఆక్విఫర్ రీచార్జ్ అండ్ రిజువనేటింగ్ రివర్స్" (భూగర్భ జలాల పునర్భరణ ద్వారా నదుల పునరుజ్జీవనం) అనే వినూత్న ప్రాజెక్టును ప్రదర్శించనుంది. భూగర్భ జలమట్టాలను పెంచడం, వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం, ఆ ద్వారా ఎండిపోతున్న నదులను పునరుజ్జీవింపజేయడం వంటి అంశాలను ఈ ప్రాజెక్టు ద్వారా వివరించనుంది. రీచార్జ్ బోర్‌వెల్స్, ఇంజెక్షన్ బోర్‌వెల్స్, రీచార్జ్ పిట్స్, బౌల్డర్ చెక్‌డ్యామ్‌ల వంటి ఆధునిక పద్ధతుల ద్వారా నీటి సంరక్షణ ఏ విధంగా సాధ్యమో ప్రాజెక్టు ద్వారా స్పష్టంగా పొందుపరిచారు. నిత్యం ఎదురవుతున్న నీటి

ఎద్దడి సమస్యకు పరిష్కారంగా ఈ ప్రాజెక్టు నిలవనుందని ఉపాధ్యాయులు తెలిపారు. జాతీయ స్థాయి వేదికపై ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థిని ఎస్. హిమానీ, గైడ్ టీచర్ చందా నాగరాజును పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. గంగాధర్, జిల్లా సైన్స్ అధికారి ఎమ్. రాజశేఖర్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి వేదికలు దోహదపడతాయని తెలిపారు. సామాజిక ప్రాధాన్యత కలిగిన అంశంపై ప్రాజెక్టును రూపొందించి ఢిల్లీ వేదికగా ప్రదర్శించడం పాఠశాలకే కాకుండా జిల్లా మొత్తానికి గర్వకారణమని ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది.

కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌శ్రీను
వెంటనే తన పదవి నుంచి తొలగించాలి

ఎస్‌ఎఫ్‌ఐ, పిడిఎస్యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం
అడ్డుకున్న పోలీసులు
మంద శ్రీకాంత్
SFI హనుమకొండ జిల్లా కార్యదర్శి,

ప్రజా వాయిస్ హన్మకొండ / కాకతీయ

యూనివర్సిటీ

భారత దేశ కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ని తన పదవి నుండి వెంటనే తొలగించాలని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు ఆదివారం ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ముందు జ్ఞానేశ్ కుమార్ దిష్టి బొమ్మ ను దగ్ధం చేసే క్రమంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అడ్డుకున్నారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ భారత దేశంలో ఎస్ఐఆర్ అనే పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం మోడీ అమిత్ షా అందరూ కుట్ర పన్ని దేశంలో అక్రమంగా 13, కోట్ల ఓట్లు ను తొలగించారన్నారు ఈ దేశంలో బతికున్న వారి ఓట్లను తొలగించడం ఎంత వరకు సమంజసం. ఇంత దుర్మార్గమైన కుట్ర కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేష్ కుమారు ఇద్దరు కుమ్మక్కై ఓట్లను తొలగించారు. వ్యక్తులు బ్రతికుండగానే ఓట్లను ఎందుకు తొలగించారన్నారు SIR పేరుతో దేశంలో భారీ కుట్ర కేంద్ర ప్రభుత్వం జ్ఞానేష్ కుమార్ చేస్తున్నారన్నారు మళ్ళీ కేంద్రంలో బిజెపి అధికారలోకి రావడం కోసమే కుట్రలు పన్ని వారికి అనుకూలంగా లేని ఓట్లను తొలగించారు. దేశ రాజధాని ఢిల్లీలో న్యాయం కోసం పోరాటం చేస్తున్న విద్యార్థులను మేధావులను ప్రతిపక్ష ఎంపీలను ఎమ్మెల్యేలను ఇష్టం వచ్చినట్టు అరెస్టు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ రాజధాని ఢిల్లీలో వందల మంది వేలాది మంది పోలీసులు బలగాలను దింపారు ఢిల్లీలో మెట్రో రైళ్ల ను బస్ స్టేషన్లను ఇంటర్నెట్ సౌకర్యాలను రాకపోకలను ఢిల్లీలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిషేదించిందో తెలిపాలి అన్నారు పోలీసులతో విద్యార్థులపై విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమంగా ఎందుకు

లాటిఛార్జ్. ఈ ఓటు చోరీకి బాధ్యత వహిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని. అలాగే ఢిల్లీలో విద్యార్థుల పై విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమంగా కేసులను వెంటనే ఎత్తు వేయాలి . లేదంటే దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు, చెన్నూరి సాయికుమార్, బిరెడ్డి జశ్వంత్ ,విద్యార్థి సంఘాల నాయకులు భూతం నాగరాజ్, మంద పవన్ కళ్యాణ్ ,ఆర్ పవన్ కుమార్ ,వశపాక నవీన్ , రాఘవేందర్ ,సోహిత్, బిక్షిత్ ,శివ , యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళి ఆలయంలో విద్యుత్ కోతలు లేవు..

అభివృద్ధి పనుల కోసమే తాత్కాలికంగా విద్యుత్ నిలిపివేత
సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవం
హనుమకొండ డి .ఈ జి. సాంబరెడ్డి స్పష్టీకరణ

ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి

హనుమకొండలోని శ్రీ భద్రకాళి దేవాలయంలో విద్యుత్ కోతలు విధించారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని టీజీఎన్‌పీడీసీఎల్ హనుమకొండ డి.ఈ సాంబరెడ్డి ఖండించారు. ఆలయంలో ఎలాంటి సాధారణ విద్యుత్ కోతలు విధించలేదని ఆయన స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రకాళి దేవాలయ మాడవీధుల్లో రథోత్సవం సందర్భంగా రథం సాఫీగా తిరిగేందుకు వీలుగా విద్యుత్ లైన్ల ఎత్తును పెంచే పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ పనులను కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా), దేవాదాయ శాఖ, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పర్యవేక్షించారని వివరించారు.ఈ క్రమంలో దేవాలయ పరిసరాల్లో 11 కెవి లైన్లో రెండు 11 మీటర్ల విద్యుత్ స్తంభాల ఎత్తును పెంచినట్లు పేర్కొన్నారు. భద్రతా ప్రమాణాలను పాటిస్తూ అభివృద్ధి పనులు నిర్వహించేందుకు అవసరమైన సమయంలో మాత్రమే విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిపారు.అభివృద్ధి పనుల కోసం చేపట్టిన తాత్కాలిక విద్యుత్ నిలిపివేతను సాధారణ విద్యుత్ కోతలుగా చిత్రీకరిస్తూ అవాస్తవ ప్రచారం చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన విద్యుత్ సదుపాయాలు కల్పించేందుకు విద్యుత్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని , నిరంతర విద్యుత్ అందిస్తున్నామని డి .ఈ సాంబరెడ్డి స్పష్టం చేశారు.

ఎస్జీఎఫ్ అండర్-17 పోటీలకు ఎంపికైన బుగ్గారం(బి) విద్యార్థి విద్యావర్ధన్

జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చాటిన రైతు బిడ్డ
తల్లిదండ్రుల కష్టానికి, ఆశీస్సులకు దక్కిన ప్రతిఫలం
పాఠశాల ఉపాధ్యాయులు, ఎంఈఓ భూమారెడ్డి ప్రత్యేక అభినందనలు

ప్రజా వాయిస్ బుగ్గారం/ నేరేడిగొండ

ఆదిలాబాద్ జిల్లాలోని నేరేడిగొండ మండలం బుగ్గారం ఒక మారుమూల గ్రామానికి చెందిన పేద రైతు బిడ్డ క్రీడారంగంలో ఈ స్థాయికి చేరుకున్నాడంటే దాని వెనుక వర్ణించలేని శ్రమ, త్యాగం దాగి ఉన్నాయి. తీవ్రమైన ప్రతికూల పరిస్థితులను అధిగమించి, తల్లిదండ్రులు గజ్జల శంకర్, గజ్జల సుమలత ఆశీర్వాదాలతో కష్టపడి సాధించిన విజయమిది. నేరడిగొండ మండలంలోని బుగ్గారం(బి) గ్రామానికి చెందిన విద్యార్థి గజ్జల విద్యావర్ధన్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (వా+ఖీ) అండర్-17 విభాగానికి ఎంపికై అందరికీ ఆదర్శంగా నిలిచాడు.శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎస్జీఎఫ్ ఎంపిక (సెలక్షన్స్) పోటీల్లో విద్యావర్ధన్ తన సత్తా చాటి అండర్-17 జట్టుకు ఎంపికయ్యాడు. గ్రామీణ ప్రాంతాల్లో సరైన వసతులు లేకపోయినా, తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించి, క్రమశిక్షణతో శ్రమించి ఈ స్థాయికి చేరుకోవడం పట్ల గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యావర్ధన్‌ను పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే పోటీల్లోనూ విద్యావర్ధన్ మరింత అద్భుతంగా రాణించి గ్రామానికి, బోథ్ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఎంఈఓ భూమారెడ్డి ఆకాంక్షించారు.

పాలకుర్తి శ్రీసోమేశ్వర ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరణలో చండిక అమ్మవారు
పంచామృత అభిషేకం, కుంకుమార్చన, చండీ హోమం నిర్వహణ

ప్రజా వాయిస్/పాలకుర్తి నియోజకవర్గం/అక్టోబర్ 11

పాలకుర్తి: శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్సవాల్లో మొదటిరోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో చండి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం,కుంకుమార్చన, చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

16 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం

- జిల్లాకే ఆదర్శంగా చౌటకూరు గ్రామపంచాయతీనీ చేస్తా
- సర్పంచ్ పరకాల రామ్ రెడ్డి

ప్రజా వాయిస్ సంగారెడ్డి :

తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటా... ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం నిరంతరం పనిచేస్తా. తనకు పదవి రాకముందు సేవ కార్యక్రమాలతో ముందుకు వెళ్లాను.. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాకే ఆదర్శంగా మండల కేంద్రమైన చౌటకుర్ను నిలపడమే లక్ష్యంగా పని చేస్తా అని ఆ గ్రామ సర్పంచ్ పరకాల రామ్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో సిఎస్ ఆర్ నిధులు 10 లక్షలు, గ్రామపంచాయతీ నుంచి మరో లక్షల నిధులను పెట్టి గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే తాను అధికారంలో వచ్చి దాదాపు సంవత్సరంకు దగ్గర్లో ఉన్న కోటి రూపాయలకు పైగా అభివృద్ధి చేశానని... ఇందులో తన సొంత ఖర్చులతో కొన్ని చేసిన పనులు ఉన్నప్పటికీ వాటిని లెక్క చేయడం లేదన్నారు. తాను పుట్టిన ఊరికి సేవ చేసే అవకాశం గ్రామ ప్రజలు తనకు ఇచ్చినందుకు జీవితాంతం రుణపడి ఉండి సేవ చేస్తాను అన్నారు. తనకును వ్యాపారపరంగా వచ్చిన లాభాలలో ఎంతో కొంత పదవిలో ఉన్నా లేకపోయినా గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేస్తానంటూ సర్పంచ్ రామిరెడ్డి తెలిపారు.

సేవ దృక్పథంతో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

50 కేజీల బియ్యం నూనె క్యాన్ 2000 రూపాయల ఆర్థిక సహాయం

ప్రజా వాయిస్/రాయపర్తి

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కోలన్ పల్లి గ్రామంలో....గాజుల దివ్య ఇటీవల ఆత్మహత్య చేసుకొని మరణించగా ఆదివారం వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' తరపున 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్' మరియు 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన....ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, వంగళ నర్సయ్య, చిట్యాల వెంకన్న, చందు రామ్, పుల్ల ఎల్లగౌడ్, తోట నర్సింగం, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో శాస్త్రోక్తంగా సాగుతున్న టీటీడీ ఆలయ శంకుస్థాపన పూజలు!

దక్షిణ అయోధ్యగా పేరొందిన నేలపై...తిరుమల వెంకన్న పాదముద్రలు పడనున్నాయి!

గోవింద నామస్మరణతో మార్మోగిన ఖమ్మం.. ప్రముఖుల సమక్షంలో శ్రీవారి ఆలయ భూమిపూజ

ప్రజా వాయిస్ ఖమ్మం:

ఖమ్మం జిల్లా, అల్లీపురంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో సుమారు రూ. 113 కోట్ల భారీ వ్యయంతో నిర్మించతలపెట్టిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవ క్రతువులు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శ్రీ త్రిదండి చినజీయర్ స్వామివారి దివ్య మంగళాశాసనాలతో, తిరుమల నుంచి విచ్చేసిన వేద పండితుల మంత్రోచ్చారణలు, శాస్త్రోక్త హోమాలు, ప్రత్యేక పూజల నడుమ 20 ఎకరాల విస్తీర్ణంలో భూమిపూజ కార్యక్రమం ప్రారంభమైంది. సర్వాంగ సుందరంగా అలంకరించిన ఉత్సవమూర్తుల ఎదుట సాగుతున్న ఈ పూజాదికాలలో టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహా పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. తిరుమల తరహాలోనే ప్రధాన ఆలయ ఆనందనిలయం, 5 వేల మంది సామర్థ్యంతో అత్యాధునిక కల్యాణ మండపం, వేద పాఠశాలల నిర్మాణానికి నేడు అంకురార్పణ జరుగుతోంది. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని వీక్షించేందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ క్షేత్రస్థాయిలో ఉండి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తుండగా, యావత్ అల్లీపురం ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మోగుతోంది.

బాధితురాలికి న్యాయం చేయాలి

ఆరే మౌనిక కుటుంబానికి భద్రత కల్పించాలి

ఆర్టీఐ పరిరక్షణ కమిటీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గడ్డం హరీష్ డిమాండ్

ప్రజా వాయిస్, జగిత్యాల:

బాధితురాలు ఆరే మౌనికకు జరిగిన అన్యాయంపై సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) పరిరక్షణ కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బాధితురాలికి తక్షణమే న్యాయం చేయడంతో పాటు, ఆమె కుటుంబానికి పోలీసు రక్షణ కల్పించాలని కమిటీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం హరీష్ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా జాబితాపూర్ గ్రామానికి చెందిన ఆరే మౌనిక తనకు జరుగుతున్న అన్యాయం, కుటుంబానికి ఉన్న ప్రాణహానిపై ఆర్టీఐ పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షుడు ఏటీ ఆంజనేయులు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గడ్డం హరీష్‌లకు ఫోన్ ద్వారా వివరించారు. ఈ విషయమై స్పందించిన జాతీయ ఉపాధ్యక్షుడు ఏటీ ఆంజనేయులు.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కమిటీలు బాధితురాలికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, ఈ సమస్య పరిష్కార దిశగా జగిత్యాల జిల్లా కలెక్టర్ తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒక మహిళను, ఆమె కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు, బెదిరింపులకు పాల్పడటం తీవ్రంగా ఖండించదగిన విషయమని, ఇలాంటి కుట్రలను సహించేది లేదని హెచ్చరించారు. బాధితురాలు ఆరే మౌనికకు తక్షణమే న్యాయం చేయాలి, నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి వెంటనే పోలీసు రక్షణ కల్పించాలి. వారి ప్రాణాలకు ఎలాంటి హాని జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలి. పట్టాదారుల ప్రమేయం లేకుండా పేరిట పట్ట ఎలా చేశారనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విచారణ జరిపించాలి. బాధితురాలి ఫిర్యాదును పోలీసులు 'సుమోటో'గా స్వీకరించి సమగ్ర విచారణ చేపట్టాలి. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఎల్లప్పుడూ బాధితుల పక్షాన నిలబడుతుందని గడ్డం హరీష్ స్పష్టం చేశారు. బాధితురాలికి పూర్తి

స్థాయిలో న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగేది లేదని, అవసరమైతే ఈ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ముంపు బాధితుల సమస్యల పరిష్కారానికి వినూత్న నిరసన

- పెండింగ్ పరిహారాలు, పునరావాస ప్యాకేజీలు వెంటనే అందించాలి
- ఆర్అండ్ఆర్ కాలనీల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలి
- కోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్
- నిర్వాసితుల సమస్యలపై జేఏసీ తరఫున పోరాటం
- ముంపు బాధితుడు బండ్ల స్వామి ఆవేదన

ప్రజా వాయిస్ సిద్ధిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :

మల్లన్నసాగర్ ముంపు బాధితుల సమస్యలను ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేందుకు బాధితుడు బండ్ల స్వామి వినూత్న నిరసన చేపట్టారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద తన సొంత మోటారు కారుపై నిర్వాసితుల సమస్యలను వివరిస్తూ పోస్టర్లు ఏర్పాటు చేసి ప్రచారం నిర్వహించారు. ఈ నిరసనకు ముంపు గ్రామాలకు చెందిన యువకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బండ్ల స్వామి మాట్లాడుతూ.. గత పాలనలో ముంపు బాధితులకు అన్యాయం జరిగిందని, ప్రస్తుత ప్రజా పాలనలోనూ తమ సమస్యలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

మల్లన్నసాగర్ నిర్వాసితులకు పెండింగ్‌లో ఉన్న పరిహారాలు, పునరావాస ప్యాకేజీలను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఇంతకాలమైనా తమ సమస్యలు పరిష్కారం కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

పరిహారాలు, పునరావాస ప్యాకేజీలు అందించాలి

ఆర్అండ్ఆర్ కాలనీల్లో అంత్యక్రియలు నిర్వహించేందుకు శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని, మహిళలకు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని బండ్ల స్వామి కోరారు. యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు కాలనీల్లో పాఠశాలలు, ఆలయాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. తాగునీరు, రహదారులు, మురుగునీటి కాలువలు వంటి కనీస మౌలిక సదుపాయాలను కూడా కల్పించాలని కోరారు.

కోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్

నిర్వాసితులకు సంబంధించిన అంశంపై ఇటీవల కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం దానిని అమలు చేయడం లేదని బండ్ల స్వామి ఆరోపించారు. కోర్టు తీర్పును వెంటనే అమలు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించేలా బాధితులంతా ఐక్యంగా తమ గళాన్ని వినిపించాలని పిలుపునిచ్చారు.

జేఏసీగా ఏర్పడి పోరాటం చేయాలి

రాజకీయాలకు అతీతంగా ముంపు బాధితులందరూ జేఏసీగా ఏర్పడి హక్కుల సాధన కోసం సమష్టిగా పోరాడాలని బండ్ల స్వామి పిలుపునిచ్చారు. పెండింగ్ పరిహారాలు, పునరావాస ప్యాకేజీలు, మౌలిక వసతుల కల్పన వంటి సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా జేఏసీ ఆధ్వర్యంలో భవిష్యత్తులోనూ పోరాటాలు కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నామని ముంపు గ్రామాల యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంపు గ్రామాలకు చెందిన యువకులు పాల్గొని నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి మద్దతు తెలిపారు.

15 ఏళ్ల తర్వాత..ఒక్కచోట చేరిన బి.ఎడ్. మిత్రులు

నాగార్జునసాగర్ బుద్ధవనంలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా వాయిస్ / నాగార్జునసాగర్:

నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో ఆదివారం గవర్నమెంట్ బి.ఎడ్. కళాశాల 2011--2012 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. చదువుకున్న రోజులను గుర్తుచేసుకుంటూ, 15 ఏళ్ల తర్వాత ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య రోజంతా సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన, వందేమాతరం గేయంతో ప్రారంభించారు. అనంతరం సరస్వతి, రాధాకృష్ణ, గౌతమ బుద్ధుడి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మరణించిన అధ్యాపకులు, మిత్రుల స్మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమానికి అప్పటి కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధ్యాపకులు సరోజినీ, ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని, అన్ని రంగాలకు ఉపాధ్యాయులే మార్గదర్శకులని పేర్కొన్నారు. ఆదర్శవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పాత జ్ఞాపకాలతో సందడి

15 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ కళాశాల రోజుల నాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, చదువుకున్న రోజుల్లోని అనుభవాలను పంచుకున్నారు. అప్పటి స్నేహాలు, అనుబంధాలను గుర్తుచేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన ఈ సమ్మేళనం నవ్వులు, సంతోషాలు, ఆత్మీయ పలకరింపులతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దుండిగల్ యాదగిరి, రమేష్,

నాగరాజు, సురేష్ రెడ్డి, జమాల్, కృష్ణ, దావూద్, అన్వేష్, శ్రీకాంత్, శేఖర్ బాబు, సురేష్, మధుబాబు, మునీర్ పాషా, కుసుమ, సౌజన్య, శ్యామల, విజయ, సునీత, శ్రీజ, రామాంజి, లక్ష్మణ్, వెంకన్న, ఆషా జ్యోతి, నాజియా, శ్రీనివాసులు, శ్రావణి, అరుణ, నరేశ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యం: చల్లా ధర్మారెడ్డి

పట్టభద్రుల ఓటరు నమోదుపై ఆత్మకూరు, గీసుగొండ, జీడబ్ల్యూఎంసీ 15, 16, 17 డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సమన్వయ సమావేశం

ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి

రాబోయే వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కంకణబద్ధులై పనిచేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టభద్రుల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, పట్టభద్రుల ఓటరు నమోదుపై ఆత్మకూరు, గీసుగొండ మండలాలు, జీడబ్ల్యూఎంసీ 15, 16, 17 డివిజన్ల పార్టీ నాయకులతో హన్మకొండలోని వారి నివాసంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో చల్లా ధర్మారెడ్డి మాట్లాడారు. గతంలో పరకాల నియోజకవర్గ పరిధిలో సుమారు 19,500 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, ఈసారి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

ఓటరు నమోదులో నిర్లక్ష్యం వద్దు

ఓటర్ల నమోదు, పర్యవేక్షణ కోసం క్లస్టర్లను ఏర్పాటు చేసి సమన్వయకర్తలను నియమించినట్లు తెలిపారు. గ్రామాలు, డివిజన్ల వారీగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించి, ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వైద్యులు, న్యాయవాదులు, బ్యాంకు ఉద్యోగులతో పాటు డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు నిండిన అర్హులైన పట్టభద్రులను కలిసి ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. గతంలో ఓటు నమోదు చేసుకున్నవారు సైతం తాజా ఓటరు జాబితా కోసం నిబంధనల ప్రకారం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరాన్ని వారికి వివరించాలన్నారు.

కాంగ్రెస్ పాలనకు పట్టభద్రులే బుద్ధి చెప్పాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, నిరుద్యోగులు, యువత, ఉద్యోగుల సమస్యలపై ప్రజల్లో చర్చ జరగాలని చల్లా ధర్మారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో ఎండగట్టాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ

ఎన్నికల్లో సాధించే విజయం రాబోయే మున్సిపల్ కార్పొరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్తకు బాధ్యత అప్పగించి సమష్టిగా పనిచేస్తే బీఆర్ఎస్ విజయానికి బలమైన పునాది వేయవచ్చని అన్నారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు పూర్తయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆత్మకూరు, గీసుగొండ మండలాలు, జీడబ్ల్యూఎంసీ 15, 16, 17 డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోతె అంగన్‌వాడీలో ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

మోతె అక్టోబర్ / ప్రజా వాయిస్

మోతె మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల హక్కుల సంఘం జిల్లా కోఆర్డినేటర్ లలిత మాట్లాడుతూ..బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం, భద్రతతో పాటు సమాజంలో ఆడపిల్లలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.ఆడపిల్లలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా తల్లిదండ్రులు, సమాజం ప్రోత్సహించాలని, బాలికల పట్ల వివక్ష చూపకుండా అబ్బాయిలతో సమానంగా విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. బాలికలకు రక్షణతో కూడిన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ దోసపాటి పద్మ, తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య కమిటీ సభ్యులు పూంజిత, నందిని, భువనేశ్వరి, అంగన్‌వాడీ ఆయాలు సునీత, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

50 సంవత్సరాలు నిండిన స్వర్ణకారులకు పెన్షన్ ఇవ్వాలి

సంఘం అధ్యక్షులు రాచకొండ గిరి

ప్రజా వాయిస్ : హాలియా : అక్టోబర్ 11:

స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశానికి నల్లగొండ జిల్లా అధ్యక్షులు రాచకొండ గిరి హాజరై,ఈనెల 24 వ తారీఖున శనివారం సరూర్నగర్ గ్రౌండ్ లో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తమ తమ షాపులు బంద్ చేసి స్వర్ణకారులకు ప్రత్యేక కార్పోరేషన్ జీవో నెంబర్272 సవరణ చేసి అన్ని బ్యాంకుల అప్రైజర్లకు సీలింగ్ విధానం తొలగించి సమాంతర కమిషన్ ఇవ్వాలని, అక్రమ బంగారం రికవరీలను అరికట్టాలని, 50 సంవత్సరాలు నిండిన స్వర్ణకార వృత్తిదారునికి 5 వేల పెన్షన్ మంజూరు చేయాలని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పట్టణ స్వర్ణకార సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సన్‌సిటీలో ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం

శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో ఆకట్టుకున్న ఘోష్ ప్రదర్శన

ప్రజావాయిస్//రాజేంద్రనగర్:

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ బండ్లగూడ జాగిర్ పరిధిలోని సన్‌సిటీలో విజయదశమి ఉత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులతో పాటు వివిధ కాలనీలకు చెందిన ప్రజలు,ప్రముఖులు పాల్గొన్నారు.ఉత్సవంలో ప్రదర్శించిన ఘోష్ (సంగీతం)ప్రత్యేక ఆకర్షణగా నిలిచి,హాజరైన వారిని ఆకట్టుకుంది.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..దేశంలో ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో హిందూ కుటుంబాల్లో సామాజిక చైతన్యం పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఆర్ఎస్ఎస్ ప్రతిపాదించిన పంచ పరివర్తన అంశాలపై సమగ్రంగా మాట్లాడారు. దేశ రక్షణ,సమాజ ఐక్యత కోసం సంఘ్ కృషి చేస్తోందని పేర్కొన్నారు. కుల,ప్రాంత,లింగ భేదాలకు అతీతంగా సమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తోందని వివరించారు.కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది సన్‌సిటీ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన సంఘ్ కార్యక్రమాల నివేదికను కూడా అందజేశారు.ప్రముఖ హోమియోపతి వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ రాఘవ రెడ్డితో పాటు స్థానిక ప్రముఖులు శ్రీధర్ గౌడ్, నారాయణ రెడ్డి,శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉత్సవం ఐక్యత,సామాజిక చైతన్య సందేశంతో కొనసాగింది.

బి ఎల్ ఎ లు రిజెక్ట్ అయినా అర్హులైన ఓటర్ల ఓట్లను సరి చేయాలి

తప్పులు ఉంటే సరి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి

ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఓటర్కు స్థానం కల్పించేలా బిఎల్ఏలు బాధ్యతతో పనిచేయాలి

కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్

ప్రజా వాయిస్/కొడకండ్ల

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు కొడకండ్ల మండలంలోని బి ఎల్ ఎ(దీూూ)లకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఓటరుకు స్థానం కల్పించేలా బి ఎల్ ఎ లు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఏవైనా దరఖాస్తులు తిరస్కరణకు గురైనప్పటికీ, వాటికి గల కారణాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హులైన ఓటర్ల వివరాల్లో తప్పులు ఉంటే సరిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడటం ప్రతి బి ఎల్ ఎ బాధ్యత అని అన్నారు. రానున్న రోజుల్లో మరింత సమర్థవంతంగా పనిచేస్తూ, ఓటర్ల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని బి ఎల్ ఏ లకు పిలుపునిచ్చారు.అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సురేష్ నాయక్ సూచించారు.

కిసాన్ సెల్ మండల అధ్యక్షుడిగా మర్రిపెల్లి జనార్ధన్

ఘనంగా సన్మానించిన పైడిమడుగు కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులు

రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్ష

ప్రజా వాయిస్, కోరుట్ల:

కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నూతన అధ్యక్షుడిగా నియమితులైన మర్రిపెల్లి జనార్ధన్‌ను పైడిమడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ.. మర్రిపెల్లి జనార్ధన్‌కు కిసాన్ సెల్ మండల అధ్యక్ష పదవి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో రైతులకు ఎప్పుడూ అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో

కాంగ్రెస్ పార్టీ నాయకులు అసిరెడ్డి రాజేష్, నేమిళ్ల రామ్మోహన్, పెద్ద సత్యం రెడ్డి, ఐలేని జగదీశ్వర్, మ్యాకల శ్రీనివాస్, దొమ్మాటి తిరుపతి గౌడ్, అల్లెపు గంగాధర్, నరాల రాజశేఖర్, బోధన కిరణ్, కొండవీని రాజకుమార్, సంఘని రాజేశం పాల్గొన్నారు. అలాగే ముస్లిం సోదరులు ఇంతియాజ్, నుమాన్, సోఫియాన్, ఇమ్రోజ్, రహీం, అస్లాం, ఫరూక్, సోహెల్, సుమేర్‌తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరై మర్రిపెల్లి జనార్ధన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

రైతు వేదికల్లో నేడు సీఎం వీడియో కాన్ఫరెన్స్

మండల, జిల్లా స్థాయి అధికారులు, స్పెషల్ అధికారులు దతప్పనిసరిగా హాజరు కావాలి

ప్రజావాణి సమయం మధ్యాహ్నం 12 గంటల వరకే

ప్రజా వాయిస్ । హన్మకొండ జిల్లా ప్రతినిధి

హన్మకొండ: ఎల్‌నినో ప్రభావం, వ్యవసాయానికి సంబంధించిన వివిధ అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడనున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. జిల్లాలోని అన్ని రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ప్రసారం చేయనున్నారు.ఈ నేపథ్యంలో నేడు నిర్వహించే ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకే నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్‌కు మండల అధికారులు, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, స్పెషల్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి సమయ మార్పును ప్రజలు గమనించి సహకరించాలని ఆమె కోరారు.

పాలకుర్తి నూతన ఎస్సైగా ఊర సృజన్ కుమార్

ధర్మసాగర్‌కు బదిలీ అయిన ఎస్సై దూలం పవన్ కుమార్

శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యం ఎస్సై ఊర సృజన్ కుమార్

ప్రజా వాయిస్/పాలకుర్తి నియోజకవర్గం/అక్టోబర్ 11

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సబ్ ఇన్స్పెక్టర్ల బదిలీలో భాగంగా పోలీస్ శాఖ ఉత్తర్వులు జారీ చేశారు .పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఎస్సైగా పనిచేస్తున్న దూలాం పవన్ కుమార్ ను ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు ఆయన స్థానంలో ఊర సృజనకు బాధ్యతలు అప్పగించారు, పాలకుర్తి పోలీస్ స్టేషన్ కొత్త నియామకంతో శాంతిభద్రతలు పరిరక్షణ , నేరాల నియంత్రణ ప్రజలకు పోలీసుల సేవలు అందుబాటులో సంబంధిత అధికారులకు తమ విధులను కొనసాగిస్తామన్నారు

బాధిత కుటుంబానికి 'బీర్లా ఫౌండేషన్' ఆసరా

మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

మానవత్వాన్ని చాటుకున్న బీర్లా అనిత

మోటకొండూరు(ప్రజా వాయిస్):-

మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామానికి చెందిన బచ్చుమల్లేయ్య ఇటీవల మరణించారు. పెద్ద దిక్కును కోల్పోయి ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ 'బీర్లా ఫౌండేషన్' ఆసరాగా నిలిచింది. ఫౌండేషన్ తరఫున బీర్లా అనిత బాధిత కుటుంబ సభ్యులకు, ఆయన మనుమలకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. సాటి మనిషి కష్టంలో ఉన్నప్పుడు ఆదుకోవడమే నిజమైన మానవత్వమని, నిరుపేదలకు బీర్లా ఫౌండేషన్ ద్వారా బీర్లా అనిత చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని స్థానిక నాయకులు కొనియాడారు. బాధిత కుటుంబానికి ఈ సహాయం కొంత ఊరటనిస్తుందని వారు పేర్కొన్నారు.గ్రామశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ పైళ్ల మహేష్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ గంధమల్ల నరసయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కల్లూరు సత్యనారాయణ గౌడ్,సీనియర్ నాయకులు పైళ్ల సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ శర్మ, మూసుకు బాల్ రెడ్డి, పైళ్ల దర్శన్ రెడ్డి, బచ్చే వెంకటేష్, కప్ప శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ఎన్నికల కమిషనర్‌ను వెంటనే తొలగించాలి

13 కోట్ల ఓట్ల తొలగింపు దుర్మార్గం

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ అక్రమ అరెస్టుపై ఖండన

మోటకొండూరులో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన

మోటకొండూర్/ప్రజా వాయిస్ :-

దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లను అక్రమంగా తొలగించిన కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని సీపీఎం డిమాండ్ చేసింది. అలాగే, ఢిల్లీలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీతో పాటు ఇతర జాతీయ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించింది. ఈ చర్యలకు నిరసనగా సీపీఎం మోటకొండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రజలను పెద్ద ఎత్తున ఓటు హక్కుకు దూరం చేసేందుకు ఉద్దేశించిన ఎస్ఐఆర్ (ా×=) ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని కోరుతూ ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నాయకులపై కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడటం దుర్మార్గమన్నారు. వర్చువల్ కర్ఫ్యూ విధించడం, మెట్రో స్టేషన్లను మూసివేసి రవాణాను నిలిపివేయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, పేదల హక్కుల కోసం పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం తగదని, వారిని వెంటనే విడుదల చేసి, బాధ్యుడైన కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు సిహెచ్. రోమన్, బందెల పోచయ్య, గోసంగి పరమేశ్వర్, చెరుకు అనిల్, దూదల శ్రీనివాస్, వడ్డేబోయిన అచ్చయ్య, వంగపల్లి సాయిలు, మైసయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నార్లాపూర్ పంపులను వెంటనే ప్రారంభించాలి

మోటార్లు ఆన్ చెయ్యని పక్షంలో చేపటాల్సిన ఉద్యమ కార్యాచరణ గురించి సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

ప్రజా వాయిస్.. వనపర్తి

ఆంధ్ర ప్రదేశ్ లోని కుప్పం కు సాగునీరు వెళ్తున్న ఇక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు రైతులకు సాగునీరు, తాగునీరు అందించే విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.పంటలు ఎండుతున్నప్పటికీ ఒక్క ఎకరం కూడా ఎండనివ్వమని అబద్ధపు మాటలను పాలకులు చెబుతున్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగు నీటి తో పంటలు కళకళలాడేవని.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పంట పొలాలు సాగునీరు లేక వెల వెల బోతున్నాయని అన్నారు.నార్లాపూర్ మోటార్లు ఆన్ చెయ్యకుంటే కచ్చితంగా ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేస్తామని అన్నారు.ఉద్యమానికి కార్యకర్తలతో సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.

కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

దంతాలపల్లి అక్టోబర్10 ప్రజా వాయిస్:-

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని దాట్ల గ్రామంలో ఆకస్మికంగా కార్డెన్ సెర్చ్ పోలీసుల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ గణేష్ మాట్లాడుతూ దాట్ల గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించగా 45 ద్విచక్ర వాహనాలను పట్టుకోగా సరైన పత్రాలు చూపించిన38 వాహనాలను తిరిగి ఆ వ్యక్తులు తీసుకెళ్లారు.7 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని సిఐ గణేష్ తెలిపారు. గంజాయి గుడుంబా మాదకద్రవ్యాలకి బానిసలు కాకూడదని ఆయన అన్నారు. దసరా పండుగను ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. గ్రామంలో ప్రతి వెహికల్స్ కి నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా వాడుతూ ఇన్సూరెన్స్ లాంటివి చేపించుకొని పోలీసులకు సహకరించాలన్నారు. లేనియెడల సీజ్ చేసి ఆర్టిఏ అధికారులకు అప్పగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రవికుమార్, భానోత్ వెంకన్న, గంగారపు కరుణాకర్, మహేందర్ రెడ్డి, వివిధ పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల మండల కేంద్రంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

మొదటిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

పూజా కార్యక్రమంలో పాల్గొన్న గుండ్లపల్లి కరుణాకర్ రెడ్డి దంపతులు

ప్రజా వాయిస్.. వీపనగండ్ల

వీపనగండ్ల: మండల కేంద్రంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. రచ్చకట్ట, బస్టాండ్ ఆవరణలో మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలోగుండ్లపల్లి కరుణాకర్ రెడ్డి దంపతులు,పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు పసుపు, కుంకుమలతో అమ్మవారికి అర్చనలు చేసి భక్తితో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు.ఈ పూజా కార్యక్రమాల్లో మహిళలు, గ్రామ పెద్దలు, అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాలతో మండల కేంద్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

సాఫ్ట్వేర్ ఉద్యోగి ముత్యాల వెంకటేశం

ప్రజా వాయిస్ దుబ్బాక / తొగుట

సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో తోగుట మండలం చిన్న ముత్యంపేట గ్రామంలో హై స్కూల్ విద్యార్థులకు సైకిల్ పంపిణీ జరిగింది. సాఫ్ట్వేర్ ఉద్యోగి ముత్యాల వెంకటేశం సహకారంతో 16 మందికి సైకిళ్ళు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించినప్పుడే వారు విద్యలో రాణిస్తారని వెంకటేశం పేర్కొన్నారు . ముత్యంపేట విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థుల పాటలు పద్యాలు అందరినీ అలరించాయి.విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు . ప్రయాణ సౌకర్యం లేకపోవడంతో చదువులు మానేసి తమతో పాటు పనిలోకి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ విశ్వేశ్వర్ ,సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు విజయభాస్కర్, జిల్లా కార్యదర్శి సంతోష్, నక్కల కులస్తుల సంక్షేమ సంఘం ప్రతినిధి కాలియా యాదగిరి , చంద్రశేఖర్ సాఫ్ట్వేర్ ఉద్యోగి విష్ణువర్ధన్ పలువురు పాల్గొన్నారు.

మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటాం

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
- పార్టీలకు అతీతంగా మాజీ సైనికులకు అండగా ఉంటాం
- దేశ రక్షణలో సైనికుల సేవలు అమూల్యం
- ఆరోగ్యం, పెన్షన్లు, ఉపాధి సమస్యల పరిష్కారానికి భరోసా
- మాజీ సైనికుల కుటుంబాల సంక్షేమానికి తోడ్పాటు

ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :

మాజీ సైనికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తానని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. గజ్వేల్లోని ప్రజ్ఞ గార్డెన్స్లో నిర్వహించిన మాజీ సైనికుల సంక్షేమ సంఘం రెండో వార్షికోత్సవానికి ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డితో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రత కోసం సైనికులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని అన్నారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ, కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూ దేశ రక్షణకు అంకితమైన సైనికుల సేవలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం మాజీ సైనికులు ఎదుర్కొంటున్న ఆరోగ్య, పెన్షన్, ఉపాధి సంబంధిత సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం మరింత బలోపేతమై, మాజీ సైనికులతో పాటు వారి కుటుంబాల సంక్షేమానికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గంగిశెట్టి చందన, నాయకులు బొంపల్లి మనోహర రావు, పంగ మల్లేశం, లింగాయపల్లి యాదగిరి, జీడిపల్లి రాంరెడ్డి, పర్వేజ్, సంతోష్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బందేల సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నీల చంద్రం, సంయుక్త కార్యదర్శి ఐలేని స్కైలాబ్ రెడ్డి, ఎం.వి. రమణ రెడ్డి, సంఘం నాయకులు, సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దివంగత నేత మాజీ ఎమ్మెల్యే గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

ప్రజా వాయిస్ : హాలియా : అక్టోబర్ 11:

హాలియా పట్టణం, దివంగత నేత మాజీ శాసనసభ్యులు గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ వర్ధంతి సందర్భంగా నాగార్జున సాగర్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు నోముల భగత్ కుమార్ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో యడవల్లి మహేందర్ రెడ్డి,కర్ణ నర్సిరెడ్డి, కురాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, వడ్డే సతీష్ రెడ్డి, వర్ర వెంకటరెడ్డి, బొల్లం సైదులు, దోరేపల్లి వెంకటేశ్వర్లు, చాపల సైదులు, మేలోజి శ్రీనివాస చారి, పిల్లి వెంకట్ యాదవ్, కారంపూడి సత్యనారాయణ రాజు, నడ్డి బాలరాజు,లకుమాల మధుబాబు, రావులపాటి ఎల్లయ్య, పోలేపల్లి సత్యం, బండి బాను తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బొల్లారంలో వైభవంగా శ్రీ కనకదుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

తొలిరోజు బాలా త్రిపురసుందరీ దేవిగా అమ్మవారి దివ్యదర్శనం

ప్రత్యేక పూజలు, అభిషేకాలతో ఆలయంలో ఆధ్యాత్మిక శోభ

భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం

ప్రజా వాయిస్ : గుర్రంపోడు మండలం,

నల్గొండ జిల్లా,గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామంలో శ్రీ కనకదుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు అమ్మవారిని శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి అవతారంలో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత, వి.కె.ఆర్. కన్స్ట్రక్షన్ అధినేత వెలుగుపూరి కరుణాకర్ రావు--శ్రీలత దంపతులు, గ్రామ సర్పంచ్ వెలుగుపూరి రాంబాబు రావు--హేమలత దంపతులు, ప్రముఖులు గుణగంటి చంద్రశేఖర రావు, యాదగిరి అమ్మ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో మార్మోగింది. రానున్న ఎనిమిది రోజుల పాటు అమ్మవారు వివిధ అవతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ఈ నెల 17న రాయపోల్‌లో బహుజన బతుకమ్మ

- ప్రజా సమస్యలపై సాంస్కృతిక ఉద్యమం
- బహుజన బతుకమ్మకు ముఖ్య అతిథిగా విమలక్క
- గ్రామీణ ఉపాధి, స్వయం సమృద్ధికి ప్రాధాన్యం
- నల్లమల యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా పోరాటం
- టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు ఏ. రామచంద్రం



ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :

ఈ నెల 17న సిద్దిపేట జిల్లా రాయపోల్‌లో నిర్వహించనున్న బహుజన బతుకమ్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు ఏ. రామచంద్రం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విమలక్క హాజరుకానున్నట్లు తెలిపారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని టీపీటీఎఫ్ భవన్‌లో బహుజన బతుకమ్మ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏ. రామచంద్రం మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, ఆత్మగౌరవానికి ప్రతీక అని, పంటల పండుగగా ప్రజల జీవన విధానంతో ముడిపడి ఉందని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఆకాంక్షలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బతుకమ్మ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన అనంతరం కూడా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధాన అంశాలుగా తీసుకుంటూ బహుజన బతుకమ్మ సాంస్కృతిక, ప్రజా ఉద్యమంగా కొనసాగుతోందని వివరించారు. నల్లమలలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా పోరాటం, దామగుండం పరిరక్షణతో పాటు వెలివాడలు ఊరి వాడలు కావాలి అనే డిమాండ్ వంటి అనేక ప్రజా సమస్యలను బహుజన బతుకమ్మ వేదికగా లేవనెత్తినట్లు రామచంద్రం తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇతివృత్తాలుగా తీసుకొని ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పదహారో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న బహుజన బతుకమ్మను ఈసారి గ్రామీణ ఉపాధి, స్వయం సమృద్ధి -- జెన్ జీ ఆకాంక్షలు అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ఉపాధి అవకాశాలు, స్వయం సమృద్ధి, యువత ఆకాంక్షలకు ప్రాధాన్యమిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ నెల 17న రాయపోల్‌లో జరిగే బహుజన బతుకమ్మ కార్యక్రమంలో ప్రజలు, యువత, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమరుల స్మారక కమిటీ నాయకురాలు రమ, టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ కన్వీనర్ జే. శ్రీనివాస్, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి. పాపిరెడ్డి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకుడు తుడుం స్వామి, శ్రామిక శక్తి బీడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు శ్రీదేవి, బి. రాజులు, పర్వతం నరసయ్య, ఎల్లయ్య, నర్సింగ్ గౌడ్, వి. శ్రీనివాస్, యు. కృష్ణ, ఎం. యాదగిరి, ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక రాష్ట్ర కన్వీనర్ వంగల సంతోష్, సత్యనారాయణ, విలేకరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.